నవభూమి
www.navabhoomi.in
6 | విజయవాడ
గురువారం
10,ఏప్రిల్ 2025

## హామీలను అమలు చేయుటకు చిత్తశుద్ధితో పనిచేయాలి: జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి



**బాపట్ల - నవభూమి :** పర్చూరు నియోజకవర్గానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను అమలు చేయుటకు అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు.బుధవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ఆయన అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.పేదల సేవ కార్యక్రమంలో పర్చూరు నియోజకవర్గానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీల అమలులో అధికారులకు జిల్లా కలెక్టర్ సూచనలు చేశారు.పర్చూరు నియోజకవర్గంలో 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి,ప్రతి మండలంలో ఒక అంబేద్కర్ భవన నిర్మాణానికి,సబ్ స్టేషన్ల నిర్మాణానికి,గ్రావెల్ రోడ్ల ఏర్పాట్లకు సంబంధించి ప్రతిపాదనలు తయారు చేసి నివేదిక ఇవ్వాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.చినగంజం మండలంలో కొత్త గొల్లపాలెం గ్రామనకు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలలో వ్యక్తిగత అవసరాలకు సంబంధించి పనులను ఆయా శాఖలకు తెలియజేయాలని,నిబంధనల మేరకు వాటిని పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవాలని,అదేవిధంగా సామాజిక అవసరాలకు సంబంధించిన పనులను ఆయా శాఖలకు తెలియజేస్తూ వేరువేరుగా ఉత్తర్వులు తయారు చేయాలని జిల్లా కలెక్టర్ ముఖ్య ప్రణాళిక అధికారిని ఆదేశించారు.ఆ గ్రామంలో పి4 కింద ఎన్నిక కాబడిన కుటుంబాల అవసరాలను మార్గదర్శలతో సమన్వయం చేసుకొని చర్యలు తీసుకోవాలని పిడి డిఆర్డిఏను ఆయన ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్.విజయమ్మ, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రాజ్ దిబోరా,ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాసరావు,పిడి డిఆర్డిఏ కె.శ్రీనివాసరావు,ఏపీ సీపీడీసీఎల్ ఎస్సీ ఆంజనేయులు,హౌసింగ్ పీడీ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పోతునూరు ఉండ్రాజపురం గ్రామాల్లో సిసి రోడ్లకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే చింతమనేని,జాయింట్ కలెక్టర్ ధాత్రి రెడ్డి







**దెందులూరు. ఏప్రిల్ 9 నవభూమి** :దెందులూరు మండలం పోతునూరు గ్రామంలో బుధవారం ఉదయం జిల్లా జాయింట్ కలెక్టర్ ధాత్రి రెడ్డి . దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ పర్యటించి గ్రామంలోని పలు సిసి రోడ్లు నిర్మాణం శంకుస్థాపన చేశారు . ఉండ్రాజవరం గ్రామాల్లో సీసీ రోడ్లు కు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మండల టిడిపి అధ్యక్షుడు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు. నియోజకవర్గ ఇన్చార్జి బోడేటి మోహన్ బాబు.నున్న లక్షణబాబు.బాయి రాంప్రసాద్ టీడీపీ నాయకులు కార్యకర్తలతో కలిసి రైతులకు ట్రాక్టర్ల పంపిణీ చేశారు. పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.పోతునూరు సొసైటీ భవనంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ప్రారంభించారు. అనంతరం స్థానిక స్వరాజ్ భవన్ లో జరిగిన సమావేశం చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ పోతునూరు గ్రామ అభివృద్ధికి సంక్షేమానికి కృషి చేస్తున్న అన్నారు.ఈ సందర్భంగా పోతునూరు గ్రామానికి విచ్చేసిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కి, జాయింట్ కలెక్టర్ ధాత్రి రెడ్డి దెందులూరు మండల పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ (మిల్లు బాబు) ఆధ్వర్యంలో స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు..

## ప్రజల సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్





**పుల్లలచెరువు-నవభూమి** పుల్లల చెరువు మండల కేంద్రంలో.ఆంధ్ర ప్రదేశ్ఎన్డీ ఎ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం ప్రజా దర్బార్ అని తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గూడూరు ఎరి క్షన్ బాబు తెలిపారు. ప్రజలు అర్జీలద్వారా నీ టి సమస్య ప్రభుత్వభూములు సిసి రోడ్లు. కరెంటు సమస్యలు. తమ సమస్యలను తెలుపుకునే వెసులుబాటు కల్పించామని ప్రతి ఒక్క అధికారి ప్రజలకు సత్వరమేన్యాయం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మండల అధికారులు తెలుగుదేశం పార్టీ మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఘాట్ రోడ్డు కిరాణా దుకాణంలో చోరీ

### చోరీ జరిగిన దుకాణాన్ని పరిశీలించి కేసు నమోదు చేసిన పోలీసులు



**మాడుగుల ఏప్రిల్ 9 నవభూమి** :మాడుగుల : మండలంలోని ఘాట్ రోడ్డు జంక్షన్ లో ఈ నెల 7 వ తేదీ రాత్రి ఓ కిరాణా దుకాణం లో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. అద్దేపల్లి కొండలరావు కి సంబంధించిన కిరాణా దుకాణం లో అర్ధ రాత్రి దుకాణం వెనుక నుంచి తలుపు బద్దలుకొట్టి లోపలికి వెళ్ళి క్యాష్ కౌంటర్ లో ఉన్న 50 వేల రూపాయలను దొంగిలించినట్లు పోలీసులకు మంగళవారం పిర్యాదు అందింది.దీంతో కేసు నమోదు చేసిన దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నారాయణ రావు తెలిపారు.

## విన్సెంట్ ఫెర్రర్‌కు నివాళులర్పించిన ఎంపీ అంబికా

**అనంతపురం ఏప్రిల్ 09నవభూమి :**అనంత ప్రజల ఆశా జ్యోతి, బడుగు బలహీన వర్గాల ఆశా కిరణం ఆర్డీటీ సంస్థ వ్యవస్థాకులు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ జయంతిని పురస్కరించుకొని నగరంలోని కలెక్టరేట్ కార్యాలయం ఎదురుగా ఉన్న ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ విగ్రహానికి అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతపురం జిల్లా పేదల అభివృద్ధికి ఎంతో కృషి చేశారు. విద్య , వైద్యానికి చేసిన కృషి వల్ల ఫాదర్ ఫెర్రర్ ప్రజలు ఇప్పటికీ గుర్తుండిపోయారు అని అన్నారు.ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి అనంతపురం జిల్లాకు వచ్చి ఎంతోమందికి ఆదర్శప్రాయుడు గా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వం హాస్పిటల్ కమిటీ సభ్యులు నరసింహులు పాల్గొన్నారు.



### పోతునూరు కొవ్వలిలో

# ధాన్యం కేంద్రాలు ప్రారంభం

◆ చింతమనేనికి భారీ గజమాలతో స్వాగతం పలికిన◆ ఉండ్రాజవరం.పోతునూరు.కొవ్వలి గ్రామస్తులు





**దెందులూరు ఏప్రిల్ 9 నవభూమి** :నూతన తెలుగుదేశం కూటమి ప్రభుత్వం గ్రామాల్లో అభివృద్ధి సంక్షేమానికి పూర్తిస్థాయిలో సీసీ రోడ్లు ఏర్పాటు కు రూ కోటి రూపాయల నిధులతో నిర్మించనున్న రోడ్లకు శంకుస్థాపన చేస్తున్నమాని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఫైర్ బ్రాండ్ దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్.జిల్లా జాయింట్ కలెక్టర్ దాత్రి రెడ్డి అన్నారు.బుధవారం దెందులూరు మండలం పోతునూరు పంచాయతీ ఉండ్రాజవరం గ్రామంలో బుధవారం ఉదయం దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ స్థానిక టిడిపి నాయకులు బూత్ ఇంచార్జ్ బాయి రాంప్రసాద్ . బొడ్డేటి మోహన్ బాబు నున్న లక్ష్మణ్ బాబు. తలారి ధన్య కుమార్. నీటి సంఘం అధ్యక్షులు రాంబాబు లతో కలిసి పర్యటించి గ్రామంలోని పలు చోట్ల సిసి రోడ్లు నిర్మాణం సహా పలు అభివృద్ధి కార్యక్రమాలకు చింతమనేని ప్రభాకర్ శంకుస్థాపన చేశారు. పోతునూరు గ్రామంలో రూ కోటి రూపాయలతో నిర్మించునున్న సిసి రోడ్లకు చింతమనేని ప్రభాకర్ జిల్లా జాయింట్ కలెక్టర్ దాత్రిరెడ్డితో కలిపి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఉండ్రాజవరం గ్రామానికి విచ్చేసిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కి దెందులూరు మండల పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ (మిల్లు బాబు) ఆధ్వర్యంలో స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. అనంతరం 14 ట్రాక్టర్లను లబ్ధిదారులకు దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ జిల్లా జాయింట్ కలెక్టర్ జాతిరెడ్డి అందజేశారు. తొలిత తొలిత దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్కు పోతునూరు ఉండ్రాజ వరం గ్రామ పార్టీ ఆధ్వర్యంలో భారీ గజమాలలతో, పూల జల్లులతో, మహిళల మంగళ హారతులతో తమ అభిమాన నాయకుడు శ్రీ చింతమనేని ప్రభాకర్‌కి కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం స్వరాజ్ భవన్ లో వ్యవసాయ శాఖ మార్కెట్ కమిటీ చైర్మన్ గారపాటి రామ సీత. టిడిపి నేత కొత్త సాంబశివరావు బొడ్డేటి మోహన్ బాబు .స్థానిక టిడిపి నేతలు గండి రాజా డొక్కు వెంకటేశ్వరరావు తలారి ధన్య కుమార్ లతో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని చింతన ప్రభాకర్ దాత రెడ్డి ప్రారంభించారు. అనంతరం కొవ్వలి గ్రామంలోని సహకార సంఘం బ్యాంక్ కార్యాలయ సమీపంలో టిడిపి నేత వేలమాటి అనిల్. గుత్తా రాజా కసుకుర్తి రామకృష్ణ లతో కలిసి వరి ధాన్యం కేంద్రాన్ని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ప్రారంభించారు. అనంతరం కొవ్వలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో కొవలి గ్రామస్తుల సౌకర్యార్థం ఉదయం వాకింగ్ చేసేందుకు గ్రామ టిడిపి సీనియర్ నాయకులు కసుకుర్తి రామకృష్ణ . హై స్కూల్ విద్య కమిటీ. గ్రామస్తుల ఆధ్వర్యంలో వాకింగ్ ట్రాక్ ను దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ప్రారంభించారు. మండలంలోని పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు జనసేన భాజపా నాయకులు పాల్గొన్నారు దెందులూరు పెదవేగి పెదపాడు ఏలూరు రోడ్ల మండలాలు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మండల స్థాయి అధికారులు తాసిల్దార్ సుమతి ఎంపీడీవో శ్రీదేవి మండల స్థాయి అధికారులు వ్యవసాయ అధికారి దామ వెంకటేశ్వర్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.




### ఎక్కడ చూసిన ఆస్తి తగాదాలే

# ప్రధాన సమస్యగా మారాయి

◆ రెవిన్యూ, పోలీస్ వ్యవస్థ పటిష్టంగా ఉంటే చాలా వరకు సమస్యలు పరిష్కారం అవుతాయి

◆ రాజీ మార్గమే భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం◆ గ్రీవెన్స్‌లో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె



**అనంతపురం ఏప్రిల్ 09నవభూమి :**ఏక్కడ చూసినా ఆస్తి తగాదాలే ప్రధాన సమస్యగా ఉన్నాయని వాటి పరిష్కారానికి రెవిన్యూ, పోలీస్ యంత్రాంగం ప్రత్యేకంగా కృషి చేయాలని కోరారు. పుట్టపర్తి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుధవారం కొత్తచెరువు, బుక్కపట్నం , పుట్టపర్తి మండలాల ప్రజల సమస్యల పరిష్కారం కోసం అధికారులతో కలిసి పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ సమస్యలు పై నేరుగా ప్రజలు ఇచ్చిన అర్జీలు వారు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, భూ సమస్యలకు రాజీమార్గమే శాశ్వత పరిష్కారం అన్నారు. చిన్నచిన్న సమస్యలకు పంతాలకు పోయి పట్టుదలతో కోర్టులకు వెళితే జీవితాంతం న్యాయం కోసం న్యాయస్థానం , పోలీసుల చుట్టూ తిరిగి ఆర్థికంగా బాగా నష్టపోయే అవకాశం ఉందన్నారు. ఒకే కుటుంబంలో జన్మించిన అన్నదమ్ములు, ఆడబిడ్డలు పంతాలకు పట్టింపులకు పోయి భూ సమస్యలను జీవితమంతా పెద్దదిగా చేసుకొని కోర్టుకు వెళ్లి రక్తసంబంధాలు దూరం చేసుకొనే పరిస్థితులు రాకుండా చూసుకోవాలని సూచించారు. అదేవిధంగా గ్రామాల్లో భూ సమస్యలు లేకుండా పోలీసుల సహకారంతో రెవిన్యూ యంత్రాంగం న్యాయబద్ధంగా భూ పరిష్కారం చేయాలని కోరారు. గ్రామాలకు ఇంకా సరైన రహదారి సౌకర్యాలు లేని ప్రాంతాలను గుర్తిస్తే రోడ్డు సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. ప్రతి పంచాయతీలో స్మశానవాటికలకు ప్రభుత్వ భూములను గుర్తించాలని,అవి లేని చోట ప్రవేట్ భూములను ప్రభుత్వపరంగా మార్కెట్ ప్రకారం కొనుగోలు చేసి స్మశాన వాటిక స్థలం ఏర్పాటు చేస్తామని తెలిపారు. నియోజకవర్గంలో ఎక్కడ త్రాగునీటి సమస్య రాకుండా చూడాలని ఎంపీడీవో ఆర్డబ్ల్యూఎస్ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. స్థానిక సంస్థల నిధులను త్రాగునీటికి మాత్రమే ఉపయోగించేలా స్థానిక సర్పంచులకు స్థానిక ఎంపిడిఓ లు , ఈఓఆర్డి లు తగిన ఆదేశాలు ఇవ్వాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ వేసవి కాలంలో ప్రజలకు త్రాగునీటి ఎద్దడి లేకుండా కొత్త బోర్లు పైపులైన్లు, త్రాగునీటి కి 24 విద్యుత్ సరఫరా సక్రమంగా అమలు చేసేలా విద్యుత్ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. నీటి సౌకర్యం లేని గ్రామాలకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేసి ప్రజలకు నీటిని అందించాలని కోరారు. గ్రామాల్లో కూలీలకు ఉపాధి హామీ పథకం ద్వారా చెరువులు కాలువల్లో కూడికతీత పనులు చేపట్టి భూగర్భ జలాలు పెంపొందించే పనులు చేపట్టాలని జాతీయ గ్రామీణ నీటి యాజమాన్య సంస్థ అధికారులకు సూచించారు. ప్రతి పంచాయతీలో పంట నీటి కుంటలు నిర్మాణం చేపట్టేలా చూడాలని తెలిపారు. ఇల్లు లేని నిరుపేదలు ఉంటే గ్రామ సచివాలయంలో అన్ లైన్ చేసుకోవాలని సూచించారు. ఇంటి పట్టాలు లేని పేదలకు ప్రభుత్వం త్వరలో పట్టాలు మంజూరు చేస్తుందని తెలిపారు. భూగర్భ జలాల పెంపుకు ఆయా శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని అధికారులకు ఆదేశించారు. రెవిన్యూ సమస్యలపై 67 ఉపాధి హామీపై 12 హౌసింగ్ సమస్యలపై 22 త్రాగునీటిపై 16, భూ తగాదాల సమస్యపై 9 , ఇతర సమస్యలపై 36 అర్జీలు ప్రజల నుంచి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ రఘునాథరెడ్డి స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కొత్తచెరువు పుట్టపర్తి తహసీల్దార్లు నీలకంఠ రెడ్డి ,కళ్యాణ్, పుట్టపర్తి రూరల్ సీఐ సురేష్ పట్టణ సిఐ సునీత ,మండలాల ఎంపీడీవోలు నాగేశ్వర్ రెడ్డి శ్రీనివాసులు నటరాజ్ మెడికల్ ఆఫీసర్లు ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్లు ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవోలు ఏపీ డి వ్యవసాయ అధికారులు హార్టికల్చర్ ఆఫీసర్ నవీన్ హౌసింగ్ డిఇ రమణారెడ్డి, డిఆర్డిఏ వెలుగు ఏపీఎం ,సీసీలు మిత్ర శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి లు సోషల్ మీడియా కోఆర్డినేటర్ ముమ్మినేని శ్రీనివాసులు జన్మదిన వేడుకలు సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సిబ్బంది ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.శ్రీనివాసులకు కేక్ కట్ చేసి తినిపించారు.

### మెనూ ప్రకారం పోషకాహారం అందే విధంగా

# తయారుచేసి చిన్నారులకు సరఫరా చేయాలి

◆ రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు కృష్ణకిరణ్



**అమలాపురం. ఏప్రిల్ 9.(నవభూమి ప్రతినిధి )** మెనూ ప్రకారం పోషకాహారం అందే విధంగా ఆహార పదార్థాలను రుచికరంగా తయారుచేసి చిన్నారులకు సరఫరా చేయాలని రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు జక్కంపూడి కృష్ణ కిరణ్ సూచించారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం స్థానిక మెట్లకాలనీ లోని కోడ్ నెంబర్ 282 అంగన్వాడీ కేంద్రాన్ని ఆయన జిల్లా అధికారులతో కలిసి. బుధవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించి ఆయన అన్ని రికార్డులు తనిఖీ చేసి లబ్ధిదారులకు అందవలసిన మెనూ వివరాలు సక్రమంగా అందుతున్నాయో లేదా అని అంగన్వాడి టీచర్ ని అన్ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. వెనువెంటనే ఆ అంగనవాడి కేంద్రం నుండి రాయపురెడ్డి లక్ష్మీ సంధ్య అనే బాలింతకు స్వయంగా ఫోన్ చేసి ఈ అంగన్వాడి కేంద్రం నుండి మీకు అందవలసిన పోషక విలువలతో కూడిన ఆహార పదార్థాలు సవ్యంగా అందుతున్నది లేనిది అని ఆమెని అడిగి తెలుసుకున్నారు. గుడ్లు కొన్ని సందర్భాలలో సకాలంలో అంగన్వాడీ కేంద్రానికి సరఫరా కావడంలేదని అందువల్లే లబ్ధిదారులకు అందివ్వడంలో కొంతమేర జాప్యం అవుతుందని తెలిసిందని అటువంటి ఇబ్బంది ఏమైనా ఉంటే తమకు తెలియజేయాల ని అంగన్వాడి టీచర్ విజయ కు ఆయన సూచించారు. ప్రస్తుతం అంతా సక్రమంగానే సరఫరా జరుగుతోందని కమిషన్ సభ్యులకు అంగన్వాడీ టీచర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్ఓ అడపా ఉదయభాస్కర్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ కుమారి బాల సరస్వతి. తూనికలు కొలతలు శాఖ కంట్రోలర్ రాజేష్. డిఎం అండ్ హెచ్ ఓ దుర్గారావు దొర తదితరులు పాల్గొన్నారు.

## ఈకేవైసీ పేరుతో డీలర్లు అక్రమ వసూళ్లు?

### 70 నుంచి 80 వేలరూపాయలు వసూలు

### వసూళ్లలో మీ వాటా ఎంత...?



**పెద్దకడబూరు ఏప్రిల్ 9 (నవభూమి)** :పెద్దకడుబూరు మండల పరిధిలోని కల్లుకుంట గ్రామంలో రేషన్ డీలర్లు ఈకేవైసీ పేరుతో అక్రమ వసూల్లకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ విషయంపై ఏఐవైఎఫ్ మంత్రాలయం తాలూకా అధ్యక్షుడు జాఫర్ పటేల్,మండల కార్యదర్శి దస్తగిరి మాట్లాడుతూ ఎమ్మార్వో ఆర్ఐలకు ఎన్ని సార్లు తెలియజేసిన ఫలితం శూన్యమన్నారు. అలాగే కల్లుకుంట గ్రామ ప్రజలు దగ్గర దాదాపు 70 నుంచి 80 వేలరూపాయలు వసులు చేయడం జరిగిందన్నారు.ఈ విషయంలో నోరు మెదపలేక పోతున్న తహసిల్దార్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఇందులో మీ వాట యెంత?.నాలుగు సార్లు ఈ సమస్యను మీకు తెలియజేసిన ఎందుకు పరిష్కరించలేకపోతున్నారు?ఒక పక్క ప్రభుత్వం ఇ కె వై సి పేరుతొ డబ్బులు వసూళ్లు చేస్తే చట్ట పరమైన చర్యలు తప్పవని చెబుతుంది.కానీ మండల తహసిల్దార్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఏమి పట్టనట్టు డీలర్లకు అవగాహన చెప్పలేక పోతున్నారు. మండలంలో ఇ కె వై సి పేరుతో డిలార్లు అక్రమంగా వసులు చేయటం జరుగుతుందన్నారు.సబ్ కలెక్టర్ ఈ కేవైసీ గురించి డిలార్లకు అవగాహన కల్పించి డబ్బులు వసూళ్లు చేయకుండ చూడాలని సబ్ కలెక్టర్ చెబుతుంటే మండల తాసిల్దార్ ఏమి పట్టనట్టుగా వ్యవహరించడం చాలా బాధాకరమని కల్లుకుంట ప్రజలతో అక్రమంగా వసూలు చేసిన డబ్బులను తిరిగి ప్రజలకు ఇప్పించాలని అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ డిమాండ్ చేస్తున్నాం.ఈ కార్యక్రమంలో రాజు,గౌస్,తిక్కన్న పాల్గొన్నారు.

## టైలరింగ్ సెంటర్‌ను ప్రారంభించిన సర్పంచ్ స్వరూప సురేష్





**ఉప్పలగుప్తం (నవభూమి):**ఉప్పలగుప్తం మండలం సరిపల్లి పంచాయతీ పరిధిలోని తామరచెరువు పేటలో అల్ ఇండియా ఓఎన్జిసి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్, రాజమండ్రి, అసెట్ వారి ఆర్థిక సహాయం తో 30 మంది మహిళలకు ఉచితంగా టైలరింగ్ సెంటర్ ను, గెడ్డం స్వరూప సురేష్ బాబు అధ్యక్షతన, కొమ్ము. సత్యనారాయణ చైర్మన్,ప్రారంబిచ్చినారు, ఈ కార్యక్రమం లో శ్రీ రవీంద్ర న్వనవత్ సెక్రటరీ, ఎస్. రాజకుమార్ ,సి ఈ సి మెంబెర్, కాశీ శ్రీనివాసరావు , పొలమూరి. బాబులు గాల్, గెడ్డం శ్రీనివారరావు , గెడ్డం గోపాలరావు , నెల్లి బెంరాయ్ చైర్మన్ ధర్మసాల ఎన్జీవోమరియు మహిళలు పాల్గొన్నారు.

## పదోన్నతుల ఉత్తర్వులను అందజేసిన జడ్పీ చైర్మన్ గిరిజమ్మ



**అనంతపురం ఏప్రిల్ 09 నవభూమి :**స్థానిక జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయము, జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ ఛాంబర్ లో జిల్లా ప్రజా పరిషత్ యాజమాన్యం క్రింద పనిచేస్తున్న పది మంది (10) జూనియర్ సహాయకులకు బి.సుశీల-పిఆర్ క్యు.సి. సబ్ డివిజన్, పెనుకొండ, శ్రీ జె సుబ్రహ్మణ్యం - యం.పి.పి లేపాక్షి, పి.మహేశ- యం.పి.పి కనేకళ్, పి.ఉమా మహేశ్వర్ రెడ్డి- ఆర్.డబ్ల్యు.యస్ సబ్ డివిజన్, గుత్తి, కె రమాదేవి- యం.పి.పి చిలమత్తూరు, జి.రవీంద్ర %-% పిఆర్ పి.ఐ.యు డివిజన్-పుట్టపర్తి, పి.షహీనా బేగం - యం.పి.పి రొద్దం, యం.అరుణ యం.పి.పి యల్లనూరు, డి.మాధవి- జిల్లా ప్రజా పరిషత్,అనంతపురము వి.విశ్వనాథ్- పి.ఆర్.ఐ సబ్ డివిజన్, మడకశిర) సీనియర్ సహాయకులుగా పదోన్నతుల ఉతర్వులను ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ అందజేశారు. అనంతరం చైర్ పర్సన్ గిరిజమ్మమాట్లాడుతూ పదోన్నతులు పొందిన ఉద్యోగులు మరింత భాధ్యతగా పనిచేయాలని, ప్రజలకు మంచి సేవలు అందించాలని దిశా నిర్దేశం చేశారు. పదోన్నతులు పొందిన ఉద్యోగులు చైర్ పర్సన్ కి శాలువాతో ప్రత్యేక కృత్ణతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి రామచంద్రా రెడ్డి , జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయ ఎ సెక్షన్ సిబ్బంది పాల్గొన్నారు.

## వైసీపీ కార్యకర్త రమణమ్మను పరామర్శించిన పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి



**నెల్లూరు,ఏప్రిల్ 9, (నవభూమి)::** నెల్లూరు నగరంలోని రామచంద్ర రెడ్డి హాస్పిటల్ ల్లో గ్యాస్ సిలిండర్ పేలి గాయాలు పాలై చికిత్స పొందుతున్న నెల్లూరు శ్రీనివాస్ నగర్ 3 వీధికి చెందిన వైసీపీ కార్యకర్త కరకల రమణమ్మను వైఎస్ఆర్సిపి నెల్లూరు సిటీ ఇంచార్జ్,ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పరామర్శించి..అధైర్యపడవద్దని త్వరగా కోలుకుంటారని.. ఆమెకు ధైర్యం చెప్పారు.రమణమ్మకు పార్టీ అండగా ఉంటుందని భరోసానిచ్చారు.



## క్యాష్ కొట్టు.. భూమి సరిపెట్టు!

**గోకవరం-నవభూమి :** గత వైసీపీ ప్రభుత్వ హయాంలో భూ సమస్యల పరిష్కారానికి చేపట్టిన రీ సర్వే రైతులకు అనేక కొత్త తలనొప్పులను తెచ్చిపెట్టింది. పొలాల హద్దులు రూపు మారి పోవడం, సర్వే నెం బర్లలో తేడాలు, ఒకరి భూమి మరొకరి పేరు మీదకు మారడం ఇలా పలు రకాల ఇబ్బందు లను రైతులు చవి చూశారు. అప్పట్లో ఎదురైన భూ ఇబ్బందులను పరిష్కరించుకునేందుకు బాధిత రైతాంగం అధికారుల చుట్టూ కాళ్లరిగేలా తిరిగినా ఎటువంటి న్యాయం జరగలేదు. తరువాత కొంతకాలానికి ప్రభుత్వం అధికారం చేపట్టింది. గత ప్రభుత్వ హయాంలో జరిగిన భూ సమస్యలను పరిష్కరించేందుకు రంగం సిద్ధం చేసింది. దీనిలో భాగంగా గత డిసెంబరు 6వ తేదీ నుంచి జనవరి 8 వరకు ప్రతి గ్రామ ంలోనూ రెవెన్యూ సదస్సులు నిర్వహించింది. బాధిత రైతుల నుంచి భూ పరమైన సమస్య లకు సంబంధించిన అర్జీలను స్వీకరించింది. ఇంత వరకూ బాగానే ఉంది. ప్రస్తుత ప్రభుత్వ హయాంలో కొంత మంది రెవెన్యూ సిబ్బంది నుంచి సరికొత్త కష్టాలు ఎదురవు తున్నాయి. భూ సమస్యల పరిష్కారం పేరుతో జేబులు నింపుకుంటున్నారనే విమర్శలు ఉన్నాయి. ము ఖ్యంగా సర్వేయర్లు, కొంతమంది గ్రామ స్థాయి రెవెన్యూ అధికారుల చేయి తడపనిదే సమస్య పరిష్కారం కావడం లేదనే ఆరోపణలు వినిపి స్తున్నాయి.

## ఐటిడిపి రాజేష్‌కు నివాళి
### కుటుంబాన్ని ఆదుకుంటాం: ఎంపీ హరీష్ మాధుర్





**ఉప్పలగుప్తం (నవభూమి)** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉప్పలగుప్తం మండలం పేరా చెరువుకి గ్రామానికి చెందిన ఐ టి డి పి మండల అధ్యక్షులు మధుర రాజేష్ ఇటీవల కరెంట్ షాక్ గురై మృతి చెందారు ఆ కుటుంబాన్ని బుధవారం అమలాపురం పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ మాధుర్ పరామర్శించి రాజేష్ చిత్రపటానికి పూలమాల చేసి నివాళులు అర్పించి రాజేష్ తల్లిదండ్రులు ఓదార్చారు ఎంపీ హరీష్ మాధుర్ మాట్లాడుతూ పార్టీలో చురుగ్గా పనిచేసిన వ్యక్తి రాజేష్ అందరూ హృదయాల్లో మంచి పేరు తెచ్చుకున్న రాజేష్ మన మధ్యన లేకపోవడం బాధాకరమని రాజేష్ పవిత్ర ఆత్మకు మంచి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ రాజేష్ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చిల్లా జగదీశ్వరి పురుషోత్తం, అంబేద్కర్ కోనసీమ జిల్లా రైతు మిల్ అసోసియేషన్ టిడిపి సీనియర్ నాయకులు దేశం శెట్టి లక్ష్మీనారాయణ, అయితా బత్తుల మధు, మధుర ప్రతాప్, మధుర శ్రీను, వంగల పూడి నరసింహమూర్తి, కుంచె రాజేష్, కుంచె మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## బస్సు ప్రమాద బాధితులకు ఎక్స్ గ్రేషియా విడుదల
### సీఎం చంద్రబాబుకు ఎమ్మెల్యే ఏలూరి లేఖ
### ఒక్కో బాధిత కుటుంబానికి 15 లక్షలు మంజూరు



**పర్చూరు, ఏప్రిల్ 9 (నవభూమి)** పసుమర్రు చిలకలూరిపేట మధ్య గత ఏడాది మే నెలలో జరిగిన రోడ్డు (బస్సు)ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు ప్రభుత్వం ఎక్స్గ్రేషియా విడుదల చేసింది. బస్సు ప్రమాద బాధిత కుటుంబాలను ఆదుకొని అండగా నిలవాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి లేఖలు అందజేశారు. ఇటీవల చిన్నగంజాం పర్యటనలో ఈ అంశాన్ని ఎమ్మెల్యే ఏలూరి సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. దీనికి తక్షణమే స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు బాధిత కుటుంబాలకు అండగా నిలిచేందుకు నిధులు విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. బాధిత కుటుంబాల ఖాతాలో నేరుగా జమ చేస్తున్నట్లు ఎమ్మెల్యే ఏలూరికి సీఎంఓ నుంచి వెల్లడించారు. గత ఏడాది మే నెలలో బస్సు ప్రమాదంలో చిన్నగంజాం మండలం నీలాయపాలెంకు చెందిన కాశీ బ్రహ్మేశ్వరరావు, లక్ష్మి , ఖ్యాతి (శ్రీసాయి), గొనసపూడికి చెందిన దావులూరి శ్రీనివాస్ మృతి చెందారు. మృతి చెందిన కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.15 లక్షలు చొప్పున , క్షతగాత్రులకు రూ.2.50 లక్షలు చొప్పున విడుదల చేశారు. వారిలో ముప్పరాజు దుర్గా పూజ, ముప్పరాజు వెంకట సుబ్బారావు, దొప్పలపూడి భావన, దావులూరి అంజమ్మ లకు ఒక్కొక్కరికి రూ.15 లక్షలు చొప్పున , క్షతగాత్రులు బాడుగు సంజన, గడిపాటి తేజస్విని , దొప్పలపూడి భావన లకు ఒక్కరికి రెండున్నర లక్షలు చొప్పున నిధులు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రమాద బాధిత కుటుంబాలకు అండగా నిలిచినందుకు సీఎం ఆ కుటుంబాల తరపున ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## అంగన్వాడీ కేంద్రాలలో పోషణ పఖ్వాడా కార్యక్రమం



**కృష్ణాజిల్లా మచిలీపట్నం-నవభూమి :**శారదానగర్ సెక్టార్ పరిదిలో గల అమృతపురం,ఓగిస్పేట,చింతగుంట పాలెం-1,దేశాయిపేట గడ్డి బజారు, అంగన్వాడీ కేంద్రాలలో పోషణ పఖ్వాడా కార్యక్రమం చిన్నారుల బరువుపై ప్రత్యేక శ్రద్ధ తప్పనిసరిగా చూపాలని సీడీపీవో గ్లోరి సూచించారు. బుధవారం శారదానగర్ సెక్టార్ పరిదిలో అంగన్వాడీ కేంద్రాలలో పోషణ పఖ్వాడా కార్యక్రమం నిర్వహించారు. సీడీపీవో ఆధ్వర్యంలో గర్భిణీలు, బాలింతలను సమావేశపరిచి వారికి అవగాహన కలిగించారు. మొదటి వెయ్యి రోజుల పోషకాహారం ప్రాముఖ్యత ని ప్రణాళిక మరియు ఇమ్యునైజేషన్ అనుసరించి తీసుకోవాల్సిన శ్రద్ధ, నియమాలు వివరించారు. ఈ కార్యక్రమంలో సీడీపీవో గ్లోరి, శారదా నగర్ సూపర్ వైజర్ వెంకటేశ్వరమ్మ అంగన్వాడీ కార్యకర్తలు, ఏ.యన్.యమ్ లు ఆశా వర్కర్లు, మరియు మహిళా పోలీసులు పాల్గొన్నారు.

# ఘనంగా ఫాదర్ జయంతి వేడుకలు

◆ సేవా తత్వరుడు, పేదల పాలిట పెన్నిధి విన్సెంట్ ఫెర్రర్ ◆ లక్షల మంది హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారు
◆ బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపిన ఆర్డిటి సంస్థ ◆ విన్సెంట్ ఫెర్రర్ ఆశయాలను నెరవేరుస్తాం



**అనంతపురం బ్యూరో ఏప్రిల్ 09 నవభూమి :**అనంతపురం జిల్లా అంటే కరువుకు మారుపేరు. దేశంలోనే అత్యల్ప వర్షపాతం నమోదయ్య జిల్లాలో రెండవ జిల్లాగా అనంతపురం జిల్లా గుర్తింపు పొందింది. కరువుతో ప్రజలు అల్లాడిపోతున్న సమయంలో 1969 సంవత్సరంలో విన్సెంట్ ఫెర్రర్ అనంతపురం జిల్లాలో కరువు ఛాయాలను రూపుమాపడానికి ఆర్డిటి సంస్థను ఏర్పాటు చేశారు. 1920 సంవత్సరంలో స్పెయిన్ దేశంలో ఏప్రిల్ 9 తేదీన జన్మించారు. తొలుత 1952 సంవత్సరంలో మహారాష్ట్రలోని మన్మాడ్ ప్రాంతంలో పర్యటించి ఆ ప్రాంతంలో పేద రైతులకు , పేద ప్రజలకు అండగా నిలిచారు. వ్యవసాయంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడానికి విన్సెంట్ ఫెర్రర్ ఎంతో కృషి చేశారు. మన్మాడ్ ప్రాంతంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్న సమయంలో కొంతమంది వ్యక్తులు మతోన్మాదిగా ముద్ర వేశారు. ఈ నేపథ్యంలో విన్సెంట్ ఫెర్రర్ తిరిగి ఆయన స్పెయిన్ దేశానికి వెళ్లారు. అప్పటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానందరెడ్డి సూచనల మేరకు విన్సెంట్ ఫెర్రర్ ఆంధ్రప్రదేశ్లోని అనంతపురం జిల్లాకు విచ్చేసి 1969లో అనంతపూర్ జిల్లాలో ఆర్డిటి సంస్థను ఏర్పాటు చేసి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. ముఖ్యంగా బడుగు బలహీనవర్గాలకు , పేద ప్రజలకు 80 వేల గృహాలను నిర్మించారు. అనంతపురం జిల్లాలో 63 మండలాల్లో పేద విద్యార్థుల భవిష్యత్తు కోసం ఎన్నో పాఠశాలలను నిర్మించారు. విద్యా వైద్య రంగానికి పెద్దపీట వేశారు. జిల్లాలో కళ్యాణ్ దుర్గం, బత్తలపల్లి, కనేకల్లు మండలాల్లో 410 పడకలతో ఆసుపత్రులను నిర్మించారు. అనంతపూర్ నగరంలోని టీవీ టవర్ సమీపాన 54 ఎకరాల్లో అనంత క్రీడా గ్రామాన్ని ఏర్పాటు చేశారు. వికలాంగుల కోసం 17 గురుకుల పాఠశాలలను ఏర్పాటుచేసి వేల మంది వికలాంగులకు విద్యను అందిస్తున్నారు. జిల్లాలో 3052 చెక్ డ్యాములను, ఊట చెరువులను నిర్మించారు. 15 హెక్టార్లలో బిందు సేద్యాన్ని ఏర్పాటుచేసి బీడు భూములను సాగులోకి తీసుకొచ్చారు. అలాగే బీసీ ఎస్సీ ఎస్టి విద్యార్థులకు స్కాలర్షిప్ లను అందజేస్తూ వారు ఉన్నత చదువులు చదువుకోవడానికి ఆర్డిటి సంస్థ ఎంతో దోహదపడుతోంది. అగ్రవర్ణాల్లో ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల విద్యార్థులకు ఆర్డిటి సమస్త సహాయ సహకారాలు అందిస్తూ ఆడిటి సంస్థ ముందుకు వెళ్తోంది. విన్సెంట్ ఫెర్రర్ ఆశయాలను ఆయన తనయుడు మంచో ఫెర్రర్, అన్నే ఫెర్రర్, విశాల ఫెర్రర్లు ముందుకు తీసుకెళ్తున్నారు అన్న విషయంలో ఎటువంటి సందేహం లేదు. ఆర్డిటి సమస్త సేవలు ఒక అనంతపురం జిల్లాలోనే కాకుండా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో కూడా కొనసాగిస్తున్నారు. ఏప్రిల్ 9 తేదీన విన్సెంట్ ఫెర్రర్ జయంతిని పురస్కరించుకొని అనంతపూర్ జిల్లాలో 63 మండల కేంద్రాల్లో, పలు గ్రామాల్లో ఫెర్రర్ జయంతి వేడుకలను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. నగరంలోని కలెక్టరేట్ వద్దనున్న విన్సెంట్ ఫెర్రర్ విగ్రహానికి జిల్లాలోని ప్రముఖులు, రాజకీయ నాయకులు, ప్రజాసంఘాల నాయకులు, వివిధ సంస్థల ప్రతినిధులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతపూర్ నగరంలోని ఆర్డిటి కార్యాలయంలో ఆర్డిటి సమస్త చైర్మన్ మంచో ఫెర్రో ర్, డైరెక్టర్లు అన్నే ఫెర్రర్, విశాల ఫెర్రర్ లు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం విన్సెంట్ ఫెర్రర్ జయంతి సందర్భంగా భారీ కేక్ ను కట్ చేసి అందరికీ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డిటి సంస్థ ఉద్యోగులు విద్యార్థులు, విద్యార్థినీలు పాల్గొన్నారు.

# తొలకరి నాటికి అన్నదాత సుఖీభవ అమలు చేస్తాం

◆ ప్రతి రైతుకు రూ.20వేలు పెట్టుబడి సాయంగా అందిస్తాం ◆ దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ వెల్లడి





**దెందులూరు ఏప్రిల్ 9 నవభూమి :**దెందులూరు మండలం లోని పోతునూరు, కొవ్వలి గ్రామాల్లో జాయింట్ కలెక్టర్ శ్రీమతి ధాత్రి రెడ్డి గారితో కలిసి రైతులకు పవర్ ట్రిలర్లు అందించడంతో పాటు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ గారుకూటమి ప్రభుత్వం అంటేనే రైతుల ప్రభుత్వం అని, జూన్లో వచ్చే తొలకరి నాటికి అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు ప్రభుత్వ పెట్టుబడి సాయంగా 20 వేల రూపాయలను అందించడం జరుగుతుందని దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ గారు తెలిపారు.దెందులూరు మండలం పోతునూరు కొవ్వలి గ్రామాల్లో జరిగిన పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్లో జిల్లా జాయింట్ కలెక్టర్ ధాత్రి రెడ్డి గారితో కలిసి దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సబ్సిడీ ద్వారా రైతులకు మంజూరైన పవర్ టెల్లర్లను జాయింట్ కలెక్టర్ ధాత్రి రెడ్డి గారితో కలిసి రైతులకు అందించారు. అనంతరం పోతునూరు, కొవ్వలి గ్రామాల్లో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలను జాయింట్ కలెక్టర్ ధాత్రి రెడ్డి గారితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ గారు మాట్లాడుతూ "గతంలో ఇదే ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతుల సమస్యలు తీర్చాలంటూ తాము ధర్నాలు సైతం కొనసాగించామని, వైసిపి ప్రభుత్వం హయాంలో రైతులు ఎంతో ఆందోళన చెందే వారిని, అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులు అంతా కూడా ఎంతో నిశ్చింతగా ఉన్నారని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. దాన్యం కొనుగోలు చేసి మిల్లర్లకు తరలించిన 24 గంటల్లోగా రైతుల ఎకౌంట్లో డబ్బులు జమ అయ్యేలాగా చేస్తూ కూటమి ప్రభుత్వం రైతులకు పూర్తిగా అండగా నిలుస్తుందని తెలిపారు. అదేవిధంగా జూన్ నుంచి అమలు చేయబోయే అన్నదాత సుఖీభవ పథకానికి కౌలు రైతులకు కూడా న్యాయం జరిగేలాగా కౌలు రైతుల వివరాలను కూడా పూర్తిస్థాయిలో నమోదు చేయాలని వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. అయితే గ్రామాల్లో ఉన్న చిన్నా సన్నకారు కౌలు రైతుల వివరాలు కూడా నమోదయ్యే విధానం అంశంలో స్థానిక కూటమి నాయకులు, వ్యవసాయ శాఖ అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది అంతా కూడా ప్రత్యేక చొరవ చూపించాలి అని, ప్రభుత్వం అందిస్తున్నటువంటి అన్నదాత సుఖీభవ పథకం లబ్ధి ప్రతి ఒక్క రైతుకి కూడా చేరినప్పుడే పథకం లక్ష్యం నెరవేరుతుందని, అందుకు ప్రతి ఒక్కరూ ప్రత్యేక చొరవ చూపి కృషి చేయాలని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ గారు సూచించారు. అదేవిధంగా గోదావరి ఆయకట్టుకు చివరన ఉన్నా కూడా దెందులూరు మండలంలోని పలు గ్రామాల్లో గతం కన్నా అత్యధికంగా ఎకరాకు 60 బస్తాలు ధాన్యం పండించడం జరిగిందని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. గతంలో ఎకరాకు నిర్ణీత బస్తాల ధాన్యాన్ని మాత్రమే కొంటామంటూ గత ప్రభుత్వాలు రైతులను ఇబ్బంది పెట్టాయని, అయితే ఈసారి కూటమి ప్రభుత్వంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, వారు ఎకరాకు ఎంత పండించినా కూడా ఆఖరి ధాన్యం గింజ వరకు కూడా కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు చేస్తామని తెలిపారు. లిఈ కార్యక్రమంలో స్థానిక రైతులు, పలువురు టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది, స్థానిక సచివాలయాల సిబ్బంది, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### సూర్యలంక,రామాపురం బీచ్‌లను
# జూలై నెలలోగా పర్యాటక రంగంగా తీర్చిదిద్దుతాం



**బాపట్ల - నవభూమి :** సూర్యలంక,రామాపురం బీచ్‌లను జూల్కె నెలలోగా పర్యాటక రంగంగా తీర్చిదిద్దుతామని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు.పర్యాటక శాఖ అధికారులు,కన్సల్టెంట్‌లతో బుధవారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆయన సమావేశం నిర్వహించారు.బాపట్ల జిల్లా పర్యాటక ప్రాంతం కానున్నదని కలెక్టర్ చెప్పారు.జుల్కె నెల నాటికి బోటింగ్ షికార్ అమల్లోకి తెచ్చేలా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ప్రైవేట్ భాగస్వామ్యంతో అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు రూపొందించామన్నారు.పర్యావరణానికి ఎలాంటి హాని,కాలుష్యం లేని ప్రాంతంగా ఈ రెండు బీచ్‌లు ప్రాథమికంగా గుర్తించినట్లు చెప్పారు.ఇప్పటికే 20 మంది శాస్త్రవేత్తలు ఆ రెండు బీచ్‌లలో పర్యటించి,అధ్యయనం చేశారని వివరించారు.పరిశుభ్రమైన ప్రాంతంగా బాపట్ల జిల్లాలోని ఆ రెండు బీచ్‌లు ఉన్నాయన్నారు.రాజస్థాన్,గుజరాత్‌లోని పర్యటక ప్రాంతాల మాదిరిగా తీర్చిదిద్దడానికి అడుగులు ముందుకు వేస్తున్నామన్నారు.బాపట్ల జిల్లాలో జీడి పప్పు ఉత్పత్తి అధికంగా ఉన్నందున విక్రయాలు,ఉత్పత్తి ప్రదర్శనలపై ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు.తాటి చెట్ల ఆధారంగా ఉత్పత్తులు పెంచేలా కళ్ళు గీత కార్మికులకు,బోటింగ్ షికారు జరిగేలా మత్స్యకారులకు కల్గరి శిక్షణ ఇవ్వాలన్నారు.చేనేత ఉత్పత్తుల పెంపు,ప్రదర్శనల కొరకు ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటామన్నారు.వాడరేవు వద్ద రెవెన్యూ అసోసియేషన్ కు సంబంధించిన ఒక ఎకరా భూమిని ప్రైవేట్ భాగస్వామ్యంతో అభివృద్ధి చేస్తామన్నారు.లేదా ఏజెన్సీలకు ఆ భూమిని లీజ్ ఇవ్వడానికి పరిశీలనలు జరుగుతున్నాయన్నారు.పర్యాటకానికి ఎంతో ఉపయోగపడేలా చర్యలు తీసుకుంటామన్నారు.పేరలి కెనాల్ బోటింగ్‌కు అనువైన ప్రాంత కాగా పర్యాటకల కొరకు సిద్ధం చేస్తున్నామన్నారు.బీచ్‌ల వద్ద రిసార్ట్స్ నిర్వహణలపై రూపొందించిన నివేదికలపై ఆయన చర్చించారు.అత్యవసరమైన అభివృద్ధి కొరకు రూ.1.13కోట్ల నిధులతో ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు.ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జ్కెన్,పర్యాటక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ లజ్వంతి నాయుడు,కన్సల్టెంట్ సాహితీ దివి,జిల్లా పర్యాటక శాఖ అధికారి నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలని జనసేన నాయకులు ప్రత్యేక పూజలు



**బాపట్ల - నవభూమి :** డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తనయుడు మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలని జనసేన నాయకులు ఆంజనేయస్వామి ఆలయంలో ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి గుంటుపల్లి తులసి కుమారి పార్టీ నాయకులుతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధవారం సువచ్చల సమేత ప్రపత్యాంజ నేయస్వామి ఆలయం వద్ద జనసేన నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కర్లపాలెం మండల అధ్యక్షుడు గొట్టిపాటి శ్రీకృష్ణ,నియోజకవర్గ జనసైనికులు కారుమూరి అంజనేష్,పసుపులేటి మహేష్,కామిశెట్టి సాయిబాబు, కోకి రాజశేఖర్ రెడ్డి, పడమటి ధర్మారావు,చిలకల సురేంద్ర,విష్ణుమొలకల చంద్రమోహన్,పడమటి ధర్మారావు,దండుప్రోలు కిషోర్,బుర్రి కిషోర్, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పవన్ తనయుడు మార్క్ శంకర్ కోలుకోవాలని నామన ప్రత్యేక పూజలు




**బాపట్ల - నవభూమి :** సింగపూర్‌లోని స్కూల్లో జరిగిన అగ్ని ప్రమాదంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ అస్వస్థతకు గురవటంతో బాపట్ల నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ పిట్టలవానిపాలెం మండలం చందోలులోని భగలాముఖి అమ్మవారి దేవస్థానంలో మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు హుస్సేన్ బేగ్ బాపట్ల రూరల్ మండలం అధ్యక్షులు దాసరి ఏసుబాబు,దమ్మన్నవారిపాలెం సర్పంచ్ జగ్గయ్య,యాజలి గ్రామ పార్టీ అధ్యక్షులు తోట శ్రీనివాసరావు,సత్యనారాయణ మాస్టారు,ఊస మాధవి,ఇక్కుర్తి చక్రపాణి,మెండు కిషోర్,ఇమడాబత్తిన సుధాకర్,సయ్యద్ అన్సారీ,సయ్యద్ సద్దాం హుస్సేన్,షైక్ జహీరబాషా, షైక్ అలీ,షైక్ షరీఫా,కట్టుపల్లి మధుబాబు,హస్సన్ బేగ్,షైక్ రఫీ,చల్లపల్లి ఏసోబు,గజ్జె వెంకటేష్,గండూరి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యానందరావు



**కొత్తపేట ఏప్రిల్ 9 నవభూమి:** ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ ఆధ్వర్యంలో కొత్తపేటలోని బండారు బులిసత్యం చంద్రావతి కాపు కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రారంభించారు. ఈ వైద్య సేవలలో పాల్గొన్న రాజమండ్రి వారి గౌతమి నేత్రాలయ,భాను తేజస్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్,శ్రీ రమా దంత వైద్యశాల యాజమాన్యాన్ని మరియు ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసిన పాత్రికేయులను ఎమ్మెల్యే సత్యానందరావు అభినందించారు.అలాగే అందరూ ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కంఠంశెట్టి శ్రీనివాస్, బూసి జయలక్ష్మి భాస్కరరావు, పాలూరి జయప్రకాశ్, కముజు శ్రీను మరియు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు సమస్యల నుండి విముక్తి కోసమే ప్రజాదర్బార్ : ఎమ్మెల్యే బండారు



**రావులపాలెం ఏప్రిల్ 9 (నవభూమి)** సమస్యల నుండి ప్రజలకు విముక్తి కలిగించాలనే ఉద్దేశంతో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు.రావులపాలెం క్యాంపు కార్యాలయం వద్ద ఈ రోజు ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించి ప్రజలకు నుంచి వినతులను ఎమ్మెల్యే స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 62 వినతులు వచ్చాయని ప్రజల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించేందుకు ప్రతి వారం నియోజకవర్గ ప్రజాప్రతినిధుల ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ వినతులను సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామని ఎమ్మెల్యే సత్యానందరావు అన్నారు.ఈ కార్యక్రమంలో గుత్తుల రాంబాబు,ముత్యాల బాబ్జి, కాస సాగర్, పెచ్చేటి చిన్నారావు,సాధనల శ్రీను మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అమెరికా త్రివిధ దళాల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న టైగర్ ట్రంప్ విన్యాసాలు



**సర్పవరం-నవభూమి** ఇండియా-అమెరికా త్రివిధ దళాల సంయుక్త ఆధ్వ ర్యంలో నిర్వహిస్తున్న టైగర్ ట్రంప్ విన్యాసాలు మంగళవారం కాకినాడ సాగరతీరంలో లాంఛనంగా ప్రారంభమయ్యాయి. సూర్యారావుపేట నేవెల్ ఎన్క్లేవ్‌లో భారత తూర్పు నావికాదళం, అమెరికా (యూఎస్) యాంపీబియాస్ విన్యాసాల్లో భాగంగా నేవెల్ ఎన్క్లేవ్‌లో ఇరుదేశాలు సంయుక్తంగా సైనిక విన్యాసాలు నిర్వహించేందుకు బలగాలు చేరుకున్నాయి. యుద్ధ సమయంలో శత్రుదేశాలపై ఆకాశ, భూమార్గం, సముద్రమార్గంలో త్రివిధ దళాలు జరి పే దాడులు, ఆయుధాల పనితీరు, యుద్ధ ట్యాంకు లు, యుద్ధనౌకలు, సైనిక హెలికాప్టర్లు, జెట్ విమానాలతో ఇరుదేశాల త్రివిధ దళాలు ఇప్ప టికే సూర్యారావుపేట బీచ్‌కు చేరుకున్నాయి. అమెరికాకు చెంది న 2 యుద్ధ నౌకలు, భారత్‌కు చెందిన యుద్ధ నౌక లు ఇప్పటికే కాకినాడ సముద్ర ప్రాదేశిక డీప్ సీలో ఉన్నాయి. హోవర్ క్రాఫ్ట్‌లు, సహాయ కార్యక్రమాలకు వినియోగిం చే పలు వాహనాలు, యుద్ధ ట్యాంకర్లు, యుద్ధ నౌకలు డీప్ సీలు ఉన్నాయి. ఆర్మీ సిబ్బంది సముద్ర తీరంలో ప్రత్యేక రక్షణ గుడారాలు ఏర్పాటు చేసుకున్నారు. టైగర్ ట్రంప్ యాం పీబియాస్ విన్యాసాలు మంగళవారం నుంచి ఈనెల 13 వరకు జరుగుతాయని త్రివిధ దళా ల అధికారులు తెలిపారు. ఇరుదేశాల త్రివిధ దళాల సేనలు బుధవారం నుంచి సముద్రం, ఆకాశంలో విన్యాసాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు.

## గ్యాస్ ధరలు పెంపుపై నిరసన ర్యాలీ



**ఆత్మకూరు నవభూమి :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్యాస్ ధర పెంపుపై ఆత్మకూరు సిపిఎం పార్టీ నేతలు, కార్యకర్తలు నిరసన ర్యాలీ నిర్వహించినారు.గ్యాస్ ధర పెంపుపై వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు .ఆత్మకూరు సిపిఎం పార్టీ నేతలు పార్టీ కార్యాలయం నుండి మున్సిపల్ బస్టాండ్ వరకు గ్యాస్ ధరలు తగ్గించాలి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఓ వాహనంపై గ్యాస్ సిలిండర్లు కట్టి ఆ వాహనాన్ని తాళ్లతో లాగుతూ తమ నిరసన తెలిపారు.. ప్రజలకు భారంగా మారిన గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలని సిపిఎం నేతలు తెలిపారు. ప్రజలకు గత ప్రభుత్వాల కన్నా తక్కువ ధరలు ఇస్తామని చెప్పిన ప్రభుత్వాలు మాట తప్పారని వారు తెలిపారు.. ఇప్పటికే స్మార్ట్ మీటర్ లతో ప్రజలు బెంబేలెత్తుతూ ఉంటే గోరుచుట్టుపై రోకలి పోటు లాగా గ్యాస్ ధరలు పెంచి సామాన్య ప్రజలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భారం మోపుతున్నాయని తెలిపారు.. వెంటనే పెంచిన గ్యాస్ ధరను తగ్గించాలని అలాగే ప్రజలకు భారంగా మారిన నిత్యవసర సరుకుల ధరలు కూడా వెంటనే తగ్గించాలని వారు కోరారు.. లేకుంటే దేశవ్యాప్తంగా తమ పార్టీ నిరసన చేపడుతుందని తెలిపారు.. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి డేవిడ్ రాజు,జిల్లా కౌలు రైతుల సంఘం నేత లక్ష్మీపతి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ సందాని, ఆవాజ్ కమిటీ రాష్ట్ర నాయకులు యస్దాని, ఐద్వా కమిటీ నాయకురాలు గుల్జర్ బేగం, సిపిఎం పార్టీ నేతలు పద్మ, రమణయ్య తదితరులు హాజరయ్యారు.

## ప్రజా సమస్యలు పరిష్కారానికై ప్రజా దర్బార్



**బాపట్ల – నవభూమి :** బాపట్ల పట్టణంలోని శాసనసభ్యుల వారి క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించిన బాపట్ల నియోజకవర్గం శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు . ప్రజలను నేరుగా కలుసుకుని వారి సమస్యలను స్వయంగా విని వాటి పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేసేందుకు ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించామని అన్నారు బాపట్ల నియోజకవర్గంలోని ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు. ప్రజా దర్బార్ ద్వారా ప్రతి ఒక్కరి సమస్యను పరిష్కరించే దిశగా పని చేస్తామన్నారు. బాధితుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించే విధంగా అధికారులు పని చేయాలని సూచించిన ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు . బాపట్ల నియోజకవర్గ ప్రజల నుండి స్వయంగా ఫిర్యాదులను స్వీకరించి సత్వర పరిష్కారం కోసం సంబంధిత అధికారులను ఆదేశించారు.రానున్న రోజుల్లో బాపట్ల నియోజకవర్గంలోని అన్నీ గ్రామాల అభివృద్దే లక్ష్యంగా పని చేస్తామని బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు. ఈ కార్యక్రమంలో మందపాటి ఆంద్రియ, అదే వంశీ, ఐయినప్పుడు షాలేం.

## ఎప్పటికప్పుడు చెత్త నిల్వలను తొలగించాలి

### మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథరెడ్డి




**బాపట్ల – నవభూమి :** బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని పలు వార్డుల నందు బుధవారం ఉదయం మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథరెడ్డి సిబ్బందితో కలిసి పర్యటించారు. బి.ఎస్.ఎన్.ఎల్ ఆఫీస్ జగన్నాధపురం వద్ద చెత్త లోడింగ్ పాయింట్లను పరిశీలించారు. ఎప్పటికప్పుడు చెత్త నిల్వలను తొలగించాలని, రోడ్లకు ఇరువైపుల, రోడ్ల మార్జిన్ ల నందు చెత్త నిలవలు లేకుండా చూడాలని పారిశుద్ధ్య సిబ్బందిని ఆదేశించారు. వార్డుల నందు నిర్వహించే పారిశుధ్యం విషయంలో అలసత్వం వహిస్తే సహించేది లేదన్నారు.దోమల లార్వ వృద్ధి చెందకుండా డ్రైనేజీ పూడిక తీత పనులు నిత్యం చేయాలన్నారు. త్రాగునీటి సరఫరా గురించి ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడారు వార్డుల నందు ప్రతిరోజు పర్యటించి నీటి నమూనాలను సేకరించి త్రాగు నీటి సరఫరా సక్రమముగా జరుగుతున్నదో లేదో ప్రజలను నేరుగా అడిగి వివరాలు తెలుసుకోవాలని ఇంజనీరింగ్ సిబ్బందికి సూచించారు. 23 వ వార్డు వివేకానంద కాలనీ మునిసిపల్ పార్కును పరిశీలించిన ఆయన పార్కు పరిసరాలను ప్రతిరోజు శుభ్రపరచాలని అపరిశుభ్రంగా ఉండడానికి వీలులేదని పార్కు నిర్వహణ సిబ్బందికి సూచించారు.అనంతరం సూర్యలంక రోడ్లన్నీ అన్న క్యాంటీన్ పరిశీలించిన ఆయన ఆహార నాణ్యతను స్వయంగా తిని పరిశీలించారు. రాజీవ్ గాంధీ కాలనీలోని వీధి కుక్కల సంతాన ఉత్పత్తి నియంత్రణ చికిత్సవాలయాన్ని తనిఖీ చేసిన ఆయన ఈ నెలాఖరులోపు స్టెరిలైజేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని స్నే యానిమల్ సొసైటీ వారిని ఆదేశించారు. వారి వెంట శానిటరీ ఇన్స్పెక్టర్లు .సి.హెచ్.కరుణ , డి.శ్రీనివాసరావు , ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



# శాంతిభద్రతలను ఎస్ఐ సుధాకర్,ఎమ్మెల్యే పరిటాల సునీత వద్ద తాకట్టు పెట్టారు..

◆ ఖాకీ చొక్కాను ఎస్ఐ తెలుగుదేశం పార్టీకి తాకట్టుపెట్టాడు.. ◆ పరిటాల సునీత భర్త గతంలో చంద్రబాబును ఏరకంగా తిట్టాడో నీకు తెలుసా? ◆ చంద్రబాబు వల్ల కాదు పరిటాల రవీంద్ర వల్లే రాష్ట్రంలో టిడిపికి ఇమేజ్ ఉందనే అభిప్రాయం వారిలో ఉంది ◆ మరి రామగిరిలో నీకున్న స్పెషాలిటీ ఏంటి సునీతమ్మా? రామగిరి నీ జాగీరా, మీ నాయన జాగీరా? దర్మవరపొల్ల జాగీరా..

**అనంత పురం ఏప్రిల్ 09నవభూమి :** రామగిరి మండలంలో శాంతిభద్రతలను ఎస్ఐ సుధాకర్ అనే వ్యక్తి ఎమ్మెల్యే పరిటాల సునీత వద్ద తాకట్టు పెట్టారు. ఫలితంగానే ఈరోజు ఇన్ని దుర్మార్గాలు జరిగాయి. 1000 మంది పోలీసులు ఎంతో శ్రమకోర్చి వైఎస్ జగన్ బందోబస్తుకు రావాల్సి వచ్చింది. ఎంపిపి ఎన్నిక సమయంలో దాదాపు 300 మంది పోలీసులను మొహరించి రావడం, గత కొద్దిరోజులు రాష్ట్ర మీడియాను ఆకర్షించే పరిస్థితులు రావడం, అనంతపురం జిల్లాలో మళ్లీ ఫ్యాక్షన్ మొదలవబోతోందనే చర్చలు రావడం ఇవన్నీ కేవలం రామగిరి ఎస్ఐ సుధాకర్ వైఫల్యం కారణంగానే జరిగాయి. తన ఖాకీ చొక్కాను తెలుగుదేశం పార్టీకి తాకట్టు పెట్టాడు" అని రాప్తాడు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి మండిపడ్డారు. బుధవారం వైసిపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ జిల్లాలో జరుగుతున్న దుర్మార్గాలను రాష్ట్ర ప్రజలకు తెలియజేయాలన్నదే మా ఉద్దేశం. ఇలాంటి రాజకీయ హత్య మరొకటి జరగకూడదనే సందేశం ఇవ్వడానికే వైఎస్ జగన్ పాపిరెడ్డిపల్లికి వచ్చారు. గత నెల 26 నుంచి ఈరోజు వరకు మొత్తం ఎపిసోడ్‌లో ప్రజాస్వామ్యాన్ని కాపాడలనే ప్రయత్నమే అన్నారు. తన భవిష్యత్ రాజకీయ ప్రయోజనాల కోసం తన ఖాకీ చొక్కాను, యాదవ కులాన్ని ఉపయోగించుకుంటున్నాడు. నేరం ఎవరు చేసినా అది నేరంకాదా? వైఎస్సార్‌సిపి ప్రజాప్రతినిధులను నేలపై కూర్చోబెట్టడం తప్పుకాదా? న్యాయం కోసం వచ్చిన దళితులను రోజూ స్టేషన్‌కు తిప్పుకుంటూఅవమానించడం తప్పుకాదా? తలారి రాజు అనే వ్యక్తిని హత్య చేస్తే సాధారణ మరణంగా ఎలా చిత్రీకరిస్తావు?చట్టాన్ని పక్కన పెట్టి ధర్మాన్ని పాటించకుండా ఆ ప్రాంతంలోని నేరగాళ్లను పూర్తిస్థాయిలో ప్రోత్సహించిన ఫలితమే ఈరోజు లింగమయ్య హత్య. మా విప్ న్యాయవాది కురుబ నాగిరెడ్డి అనెగ్జర్%–%1,2 ఇచ్చేందుకు వస్తే వారిపై దాడి చేసింది కాకుండా ఆ వాహనంలో కొడవలి ఉంచింది నువ్వు కాదా? వారిపై అక్రమ కేసులు బనాయించింది నువ్వు కాదా?. ఆ మరుసటి రోజు జరిగే ఎంపిపి ఎన్నికలో ప్రజాస్వామ్య ఉండదని, చట్టం పరిటాల చుట్టం చేశామనే సంకేతం ఇవ్వడం కాదా? ఈ ఘటనలు. పరిటాల సునీత భర్త, చంద్రబాబును ఏరకంగా తిట్టాడో నీకు తెలుసా? మొన్న ఎన్నికల్లో టికెట్ ఇవ్వకపోతే చంద్రబాబును ఆమె కుమారుడు ఎలా తిట్టాడో నీకు తెలుసా? ఏ ప్రభుత్వం వచ్చిన తన పనులకు ఎలాంటి ఆటంకం కలగకుండా




చేసుకునే పరిటాల సునీతకు చంద్రబాబు వద్ద ఎంత విలువ వుందో నీకు తెలుసా? నాలుగు గోడల మధ్య నిత్యం చంద్రబాబును తిట్టే కుటుంబం పరిటాల కుటుంబం. చంద్రబాబు వల్ల కాదు పరిటాల రవీంద్ర వల్లే రాష్ట్రంలో టిడిపికి ఇమేజ్ ఉందనే అభిప్రాయం వారిలో ఉంది. దాడిలో గాయపడ్డ లింగమయ్య కుమారుడి వద్ద ఎందుకు మీరు ఫిర్యాదు తీసుకోలేదు. చదువురాని, లోకజ్ఞానం తెలీని అమాయకురాలు లింగమయ్య భార్యతో వేలిముద్ర ఎందుకు తీసుకున్నారు. విచారణ అధికారి ఏమి చేస్తున్నారు చెవులో పూలు పెట్టాలని చూస్తున్నారు.సంఘటనలో పాల్గొన్న వారిని, హంతకులు బంధువులను ఎలా సాక్షులుగా చేర్చుతారు. పరిటాల సునీత ఎవరి పేర్లు ఇచ్చిందో వారిని మాత్రమే కేసులో పెట్టారు. హంతకుల్లో ఒకడైన రమేష్‌ను అరెస్ట్ చేయకుండా ఆయన ఇంటివద్ద 70 మంది పోలీసులను రక్షణగా ఉంచుతారా? సమాజానికి ఎలాంటి మెసేజ్ ఇస్తున్నారు సుధాకర్. ఇదేనా నీ నిజాయితీ. చిలమత్తూరు వద్ద ఫాంహౌస్ కొనేందుకు డబ్బులు ఎక్కడి నుంచి వచ్చాయి. మీ తండ్రి ఉన్న 5 ఎకరాల్లో వ్యవసాయ పనులు చేస్తూ ఇచ్చిన డబ్బులతో కొన్నావా? అక్కడ కోళ్ల ఫారం షెడ్డు ఏర్పాటు చేస్తున్నావంట. అనంతపురం రాంనగర్‌లో పెంట్‌హౌస్ కొన్నావట. ఇది కూడా ఐదెకరాల వ్యసాయంలోనే వచ్చిందా? డస్టర్ కారు కొన్నావంట. కర్నూలు వద్ద మీ బంధువుల పేరుతో అపార్ట్‌మెంట్ కొన్నావంట. ఇవన్నీ కూడా డీఐజీకి చెప్పే కొన్నావా?. మీరు ఇన్ని వాహనాలను ఆపినా జగన్‌ను చూసేందుకు 40%–%50 వేల మంది ఎలా వచ్చారు. పక్కన ఉన్న రొద్దంలో మంత్రిగా ఉన్న సవితమ్మ ఎలక్షన్ ఎందుకు పెట్టుకోలేదు. మెజార్టీ లేదని వదలిసేంది. అలాగే ఈ పక్క కంబదూరులోనూ మెజార్టీ లేదని వదిలేశారు. మరి రామగిరిలో నీకున్న స్పెషాలిటీ ఏంటి సునీతమ్మా? రామగిరి నీ జాగీరా, మీ నాయన జాగీరా? ధర్మవరపొల్ల జాగీరా? హత్యలు చేసైనా ప్రజాస్వామ్యాన్ని ఆక్రమించుకోవాలని చూశారు. మీ దురక్రామణ విధానాలతోనే ఈ రోజు ఓ వ్యక్తి హత్యకు గురయ్యాడు. ఈ ఘటనలన్నింటికీ కారణం ఎస్ఐ సుధాకర్. అతడిని పోలీసు అధికారిగా పిలవాలన్నా సిగ్గు పడుతున్నా. ఈరోజు రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ పలుచన కావడానికి కారణం పరిటాల సునీత అహంకారమే. వీటన్నింటిపై ఆత్మవిమర్శ చేసుకోకుండా మా జగన్‌మోహన్‌రెడ్డిని ఒక ఎస్ఐతో తిట్టిస్తారా?గతంలో పోలీసులు మాట్లాడినప్పుడు మీరు తిట్టింది సబబు. పుంగనూరులో పోలీసులకు రక్తాలు వచ్చేలా మీరు కొట్టలేదా? అచ్చంనాయుడు, చంద్రబాబు బూతులతో పోలీసులపై రెచ్చిపోలేదా?. అలాంటి మీరూ మా అధినేత గురించి మాట్లాడతారా?. నిర్ణయం మీరే తీసుకోండి. జిల్లాలో హత్యా రాజకీయాలకు మళ్లీ బీజం వేయడాన్ని సమర్థిస్తున్నారంటే సుధాకర్ వైఖరిని సమర్థించండి. లేదంటే ఖండించి ఆయనపై చర్యలు తీసుకోమని ముఖ్యమంత్రికి చెప్పాలని కోరుతున్నా. "న్యాయవాది నాగన్న మాట్లాడుతూ...."ఇంటిలిజెన్స్‌కి పంపాల్సిన డెయిలీ సెర్చ్ రిపోర్ట్ (డీఎస్ఆర్)ను ఎస్ఐ సుధాకర్ యాదవ్, ఎమ్మెల్యే పరిటాల సునీతకు పంపారు. ఈ రిపోర్ట్‌లో చచ్చిపోయిన వ్యక్తి ఏ పార్టీకి చెందిన వాడు కాదు అని, చంపిన వాళ్లు అగ్ర కులస్తులు, తెలుగుదేశం పార్టీకి చెందిన వారు అని స్వయంగా ఎస్ఐ రాశాడు. అవునో కాదో అయనే చెప్పమనండి. ఖాకీ డ్రస్సు వేసుకుని అపద్ధాలు చెప్పొద్దు. ఇదేనా ఆయన నిజాయితీ. ఆ రిపోర్ట్ పంపిన ఎస్ఐ తర్వాత ఎఫ్ఐఆర్‌లో కాని, స్టేట్‌మెంట్‌లో కాని ఆ వివరాలు ఎందుకు పొందుపరచలేదు. ఖాకీ డ్రస్‌కు గౌరవం ఉందని, ఆ గౌరవం లేకుండా ఎస్ఐ మాట్లాడుతున్నాడు. అమ్ముడుపోయి దిగజారుపనులకు పాల్పడుతున్నాడు. సాధారణంగా దాడి చేస్తే 326 సెక్షన్ కింద కేసు నమోదు చేస్తారని, అయితే లింగమయ్య కేసులో 307 సెక్షన్ కింద కేసు నమోదు చేశారు. అంటే లింగమయ్యను చంపుతారనేది ఎస్ఐకే ముందే తెలుసన్నమాట. ఈ కేసులో ముద్దాయిలకు అనుకూలంగా ఎస్ఐ నిర్ణయాలు తీసుకున్నాడు. రమేష్ పేరు కూడా కేసులో ఉందని మృతుడి కుమారుడికి అపద్దాలు చెప్పారు. తీరా ఎఫ్ఐఆర్‌లో మాత్రం ఆయన పేరు ఎందుకు చేర్చలేదు. ఎస్ఐచేసే తప్పుడు పనులతోనే ఆయనే చొక్కా తీసేసుకునే పరిస్థితి వస్తుంది..

# చెరువు అక్రమణపై సర్వే చేయాలి..!

◆ ఆక్రమణదారుల నుంచి చెరువును స్వాధీనం చేసుకోవాలి ◆ వారం లోపల సర్వే చేయకపోతే నిరాహారదీక్షకు కూర్చుంటాం ◆ రెవెన్యూ, నీటిపారుదల శాఖ అధికారులపై అనుమానం ◆ రంగసముద్రం ఆయకట్టు నీటి సంఘం అధ్యక్షులు చెరుకూరి వీర చెంద్రాయుడు



**కాశినాయన ఏప్రిల్ 0 9 ( నవభూమి ):** బీడు వారిన పొలాల్లో పచ్చని పైరు పంటలతో కళకళలాడుతూ, రైతుల ముఖాల్లో చిరు నవ్వులు పూయాలనే సంకల్పంతో ఎవరో మహానుబావులు త్రవ్వించిన చెరువులను కాపా డాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవరించడంతో నేడు ఆక్రమణ దారులలో చిక్కుకుంది. వారం లోపల చెరువును ఆక్రమణదారులు నుండి సర్వేచేసి స్వాధీనం చేసుకొని పక్షంలో నిరాహారదీక్ష లకు పూనుకుంటామని రంగసముద్రం చెరువు ఆయకట్టు నీటి సంఘం అధ్యక్షుడు " చెరుకూరి వీర చెంద్రాయుడు " హెచ్చరించారు. పోరుమామిళ్ల మండలంలోని రంగసముద్రం చెరువు ఆక్రమణ పై ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాలు ఉన్న నీటిపారుదలశాఖ అధికారులు వెనకడుగు వేస్తున్నారన్నారు. పోరుమామిళ్ల మండలంలోని రంగసముద్రం చెరువు సర్వే నెంబర్ 217 లో 46 ఎకరాలు, 226 లో 135 ఎకరాలు, 227.లో 41 ఎకరాలు, 916లో 41 ఎకరాల చెరువును మొత్తం ఆక్రమించుకుని ఉన్నారన్నారు. తాను వాటిని తొలగించమని జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, బద్వేలు ఆర్డిఓ, తహశీల్దార్ లకు ఆర్జీల రూపంలో రైతులతో కలిసి ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఇంత వరకు రెవెన్యూ, నీటిపారుదల అధికారులు చెరువు ఆక్రమణ పై ఎటువంటి చర్యలు తీసుకో లేదన్నారు. ఆక్రమణలపై జిల్లా ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు ఇచ్చినప్పటికీ చెరువు లో అక్రమంగా దొంగ పట్టాలు పొందిన వారందరివి జిల్లా కలెక్టర్ రద్దు చేయడం జరిగిందన్నారు.. అధికారులు ఆక్రమణదారులతో మిలఖత్ అయి కలెక్టర్ ఆదేశాలు పాటించకపోవటమే కాకుండా ఇంతవరకు చెరువు ఆక్రమణ తొలగింపుకు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రెవెన్యూ, ఇరిగేషన్ అధికారు లలో స్పందన రాకుంటే రైతులతో కలిసి రెవిన్యూ కార్యాలయము , మరియు ఇరిగేషన్ కార్యాలయం ఎదుట నిరాహారదీక్ష లకు కూర్చుంటామని హెచ్చరించారు. ఇప్పటికైనా వెంటనే చర్యలు చేపట్టి చెరువు ఆక్రమణలను తొలగించి రైతులకు ఉపయోగపడే విధంగా చెరువులో నీటి నిల్వను ఉంచాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న తరుణంలో నీటి నిల్వ లేకపోవడం వలన బోర్లకు భూగర్భజలాలు అందక రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. వెంటనే చెరువు ఆక్రమించిన వారిపై చర్యలు చేపట్టి రైతుల శ్రేయస్సు కొరకు పాటు పడాలని కోరారు. అదికారులు వెంటనే చర్యలు చేపట్టకపోతే మరో సారి జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయవలసి వస్తుందని ఆయన పేర్కొన్నారు.

## ఆటవిడుపుగా క్రీడా పోటీలు అభినందనీయం

**అమలాపురం-నవభూమి :** విధి నిర్వహణలో ఆటవిడుపుగా క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమని కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ పేర్కొన్నారు. విధి నిర్వహణలో నిత్యం ఎన్నో ఒత్తిళ్లు ఎదుర్కొనే ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు జిల్లాస్థాయిలో డ్రీమ్ 2కే –25 క్రీడా పోటీలు నిర్వహించారు. మహిళా, పురుష విభాగాల్లో క్రికెట్, బ్యాడ్మింటన్, వాలీబాల్, చెస్, క్యారమ్స్ వంటి పోటీలను నిర్వహించారు. బహుమతి ప్రదానోత్సవ సభ నడిపూడి డాక్టర్ బాబూజగ్జీవన్‌రామ్ కమ్యూనిటీ హాలులో మంగళవారం జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి పి.రామకృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగింది. తొలుత కలెక్టరేట్‌లో క్రీడా విజేతలకు కలెక్టర్ మహేష్‌కుమార్ షీల్డులను అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తూ క్రీడల ద్వారా మానసిక ఉల్లాసాన్ని పొందడంతోపాటు క్రీడా ప్రతిభను చాటాలని ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు ఆయన సూచించారు. బహుమతి ప్రదానోత్సవ సభలో రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ క్రీడాకారులను ప్రోత్సహిస్తూ క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు శ్రమించిన పంచాయతీరాజ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అన్యం రాంబాబును పలువురు అభినందించారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్లను సహాయ ఇంజనీర్లుగా పదోన్నతి పొందడానికి డిప్లమో ఇంజనీర్స్ అసోసియేషన్ తరపున కృషిచేస్తానని రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి రాంబాబు అన్నారు. పీఆర్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పీఎస్ రాజ్‌కుమార్ మాట్లాడుతూ ఇంజనీరింగ్ అసిస్టెంట్ల స్పోర్ట్స్ మీట్ రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. ఆర్‌డబ్ల్యుఎస్ కార్యనిర్వాహక ఇంజనీర్ సీహెచ్‌ఎస్వీ కృష్ణారెడ్డి క్రీడాపోటీలను నిర్వహించిన, ప్రోత్సహించిన ప్రతీ ఒక్కరు అభినందనీయులన్నారు. ఈ పోటీల్లో క్రికెట్ విన్నర్స్‌గా నిలిచిన కొత్తపేట జట్టును కలెక్టర్ మహేష్‌కుమార్ ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ఆర్‌అండ్‌బీ కార్యనిర్వాహక ఇంజనీర్ బి.రాము, సీపీవో పి.వెంకటేశ్వర్లు, గృహనిర్మా ణ సంస్థ ఈఈ ఎంవీ నరసింహారావు, డ్రైనేజీ విభాగం కార్యనిర్వాహక ఇంజనీర్ ఎంవీవీ కిశోర్, వివిధ శాఖల ఇంజనీర్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు. పోటీల్లో 400 మంది క్రీడాకారులు పాల్గొన్నట్టు జిల్లా కోఆర్డినేటర్ కాలే సురేష్, జి.గౌతమ్‌రాజు, కె.ధర్మాజీ తెలిపారు.

## ఒకటి కాదు..రెండు కాదు..ఏకంగా రూ.582 కోట్ల కుంభకోణం


**కాకినాడ-నవభూమి :** ఒకటి కాదు..రెండు కాదు..ఏకంగా రూ.582 కోట్ల కుంభకోణం..జరిగి మూడేళ్లయినా ఇప్పటికీ బాధితులకు న్యాయం దక్కలేదు.. గత వైసీపీ ప్రభుత్వం అదిగో ఇదిగో అంటూ కాలయాపన చేసేసి బాధితులకు తీరని అన్యాయం చేసింది.. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం బాధితులకు అండగా నిలబడేందుకు ముమ్మర ప్రయత్నాలు ప్రారంభించింది.. సీఐడీ సీజ్ చేసిన రూ.450 కోట్ల సొసైటీ ఆస్తులను ఎలాగైనా వేలం వేసి బాధి తులను ఆదుకునేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది.ఈ మేరకు జిల్లా కలెక్టర్ షాన్‌మో హన్ ఇప్పటికే ఈ వ్యవహారాన్ని సీఎం చంద్ర బాబు దృష్టికి తీసుకెళ్లడంతో వేలం ప్రక్రియకు వేగంగా అడుగులు పడుతున్నాయి. తొలివిడత రూ.200 కోట్లయినా చేతికి అందితే బాధితులకు న్యాయం జరిగే అవకాశం ఉండడంతో ఆ దిశగా ప్రయత్నాలు ఊపందుకున్నాయి.అటు సొసైటీ పాలకవర్గం సైతం ఈ నెల 11న సీఎం చంద్ర బాబును కలవడానికి సన్నాహాలు చేస్తోంది. బా ధితులకు న్యాయం చేయాలని సీఎంను కోర నుంది.జూన్‌లోపు బాధితులకు 25 శాతమైనా న గదు చెల్లించాలని ప్రయత్నాలు చేస్తోంది. రూ.582 కుంభకోణానికి మూడేళ్లు కాకినాడ రూరల్ సర్పవరం జంక్షన్ ప్రధాన కేంద్రంగా ది జయలక్ష్మి మ్యూచువల్ ఎయిడెడ్ మల్టీపర్పస్ కోపరేటివ్ సొసైటీ లిమిటెడ్ పేరు తో ఎన్నో ఏళ్లుగా ఆర్థిక కార్యకలాపాలు నిర్వ హించేది. మూడేళ్ల కిందట ఈ సంస్థ డిపాజి టర్లను మోసం చేసింది. ఉమ్మడి తూర్పు, పశ్చి మ గోదావరి, కృష్ణా, విశాఖ జిల్లాల్లో 29 బ్రాం చీల ద్వారా 20 వేల మంది నుంచి రూ.582 కోట్ల వరకు డిపాజిట్లు సేకరించి 2022 ఏప్రిల్ 6న బోర్డు తిప్పేసింది. బాధితుల ఆందోళనలతో ప్రభుత్వం విచారణకు ఆదేశించగా రూ.582 కోట్ల మేర ఆర్థిక మోసం జరిగినట్టు జిల్లా సహకారశాఖ, సీబీసీఐడీ అధికారులు 348 పేజీల నివేదికను 2023లో అప్పటి ప్రభుత్వానికి అందించారు.

### భద్రతతో కూడిన ప్రయాణానికి

# భరోసాగా సేఫ్ మై ట్రావెల్ సదుపాయం







**బాపట్ల – నవభూమి :** భద్రతతో కూడిన ప్రయాణానికి భరోసాగా శక్తి యాప్‌లోని సేఫ్ మై ట్రావెల్ సదుపాయం వినియోగించుకొవాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి సూచించారు.జిల్లా ఎస్పీ ఆదేశాలతో బుధవారం జిల్లాలోని శక్తి బృందాలు వారి పరిధిలోని కళాశాలలో, పాఠశాలలో,ప్రభుత్వ కార్యాలయాలలో, రైల్వేస్టేషన్‌లలో, బస్టాండ్‌లలో,ప్రధాన కూడళ్లలో ఇతర ముఖ్యమైన ప్రదేశాలలో మహిళలకు,విద్యార్థినిలకు శక్తి యాప్ ఆవశ్యకతను గురించి విస్తృతంగా అవగాహన కల్పిస్తూ,యాప్‌ను ఏవిధంగా మొబైల్ ఫోన్‌లలో డౌన్లోడ్ చేసుకొని ఇన్స్టాల్ చేసుకోవాలో వివరిస్తున్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మహిళలకు విద్యార్థినులకు అత్యవసర సమయాలలో శక్తి యాప్ అండగా ఉంటుందన్నారు.మొబైల్ ఫోన్‌లో శక్తి యాప్ ఉంటే రక్షణగా పోలీసులు మీ వెంటే వున్నట్లేనని తెలిపారు.అత్యవసర పరిస్థితులలో ఆపదలో చిక్కుకున్న మహిళలు, విద్యార్థినిలు యాప్‌లోని ఎస్ఓఎస్ బటన్ ప్రెస్ చేస్తే దగ్గరలోని పోలీసులకు సమాచారం వెళుతుందన్నారు.వారు వేగవంతంగా ఘటన స్థలానికి చేరుకొని మహిళలకు రక్షణ కల్పిస్తారని తెలిపారు.దీనిలో హ్యాండ్ షేక్ అనే సదుపాయం ఉంటుందన్నారు. ఎస్ఓఎస్ బటన్ ప్రెస్ చేసే పరిస్థితులలో లేనప్పుడు మొబైల్ ఫోన్‌ను గట్టిగ షేక్ చేస్తే వెంటనే కంట్రోల్ రూమ్‌కు సమాచారం అందుతుందన్నారు.తద్వారా నిమిషాల వ్యవధిలోనే పోలీసులు బాధితుల వద్దకు చేరుకొని వారికి భద్రత కల్పిస్తారన్నారు.యాప్‌లోని సేఫ్ ట్రావెల్ అనే సదుపాయం ఉంటుందన్నారు. మహిళలు విద్యార్థినులు ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి ఆటోలలో,క్యాబ్ లేదా ఇతర వాహనాల్లో ఒంటరిగా ప్రయాణించే సందర్భంలో సేఫ్ ట్రావెల్ సదుపాయాన్ని



ఎంపిక చేసుకొని బయలుదేరే ప్రాంతం,చేరుకోవాల్సిన గమ్యస్థానం,ప్రయాణంచేసే వాహనం నెంబర్ తదితర వివరాలు అందులో నమోదు చేయాలన్నారు.వాహనం వెళ్లే మార్గం కంట్రోల్ రూమ్ నుండి పరివేక్షించబడుతుందన్నారు.వాహనం నిర్దేశిత మార్గంలో కాకుండా వేరే మార్గంలో వెళ్తుంటే కంట్రోల్ రూమ్‌కు మెసేజ్ వెళుతుందన్నారు.వెంటనే స్థానిక పోలీసులను అప్రమత్తం చేసి ఘటన స్థలానికి పంపడం జరుగుతుందన్నారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని బాధిత మహిళకు రక్షణ కల్పించి తదుపరి చర్యలు తీసుకుంటారని తెలిపారు.మహిళలు ఫిర్యాదు చేయడానికి పోలీస్ స్టేషన్‌లకు వెళ్ళవలసిన అవసరం లేకుండా యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చునన్నారు.గివ్ ఏ కంప్లైంట్ అనే సదుపాయం ఎంచుకొని జిల్లా,పోలీస్ స్టేషన్ ఎంపిక చేసుకొని ఏ అంశంపై ఫిర్యాదు చేస్తున్నారో పేర్కొనాలన్నారు.కాగితంపై రాసిన లేదా ట్కైప్ చేసిన ఫిర్యాదును అప్లోడ్ చేయాలన్నారు.ఆ ఫిర్యాదును పరిశీలించి పోలీసులు మిమ్మల్ని సంప్రదిస్తారని తెలిపారు.మహిళలు ఏద్కైనా తెలియని ప్రదేశానికి లేదా కొత్త ప్రదేశానికి వెళ్ళినట్లయితే యాప్ వినియోగించుకొని అక్కడ దగ్గరలో ఉన్న న్కైట్ షెల్టర్లు,సురక్షితమైన ప్రదేశాల గురించి సమాచారం తెలుసుకోవచ్చున న్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పోలీస్ స్టేషన్‌ల వివరాలు అక్కడి పోలీస్ అధికారుల ఫోన్ నెంబర్లు,అత్యవసర నెంబర్లు ఈ యాప్‌లో పొందుపరచబడి ఉన్నాయన్నారు.జిల్లాలోని మహిళలు విద్యార్థినిలు తమ మొబైల్ ఫోన్‌లలో శక్తి యాప్ నిక్షిప్తం చేసుకోవాలని ఎస్పీ సూచించారు.



అన్నవరం–నవభూమి:భక్తుల సౌకర్యాల కల్పనలో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న

# ఐవీఆర్ఎస్ సర్వేలో రెండో స్థానానికి అన్నవరం దేవస్థానం

ఐవీ ఆర్ఎస్ సర్వేలో అన్నవరం దేవస్థానం రెండో స్థానాన్ని పదిలం చేసుకుంది. మొదటి నెల సర్వేలో చివరిస్థానంలో ఉండడంతో కాకినాడ జిల్లా కలెక్టర్ అన్నవరం ఆలయంపై ప్రత్యేక దృష్టిసారించి ఈవో వీర్ల సుబ్బారావుకు సూచనలు చేయడం వాటిని ఆయన అమలుపరుస్తూ రెండో నెల సర్వేలో రెండో స్థానానికి చేరుకుంది. మూడో నెల సర్వే వివరాలు మంగళవారం వెల్లడించారు. వీటిలో శ్రీకాళహస్తి దేవస్థానం మొదటిస్థానంలో ఉండగా చివరి స్థానం లో సింహాచలం చేరింది. ఇదిలాఉండగా భక్తుల తమ అభిప్రాయాల సేకరణకు చేపట్టిన క్యూఆర్ కోడ్ స్కానర్‌కు సంబంధించి అన్నవరం దేవస్థానానికి విచ్చేసిన భక్తులు ఎక్కువగా స్కాన్ చేయ డం విశేషం. మొత్తం 6682 మంది భక్తులు ఈ నె లలో స్కాన్‌చేయగా ఐవీఆర్ఎస్ కాల్స్‌లో 3284 మంది స్పందించి వివరాలు తెలియజేశారు. దర్శనం సంతృప్తిగా జరిగినట్టు 93శాతం తెలుపగా, మౌలిక వసతులు బాగున్నట్టు 86శాతం మంది అభిప్రా యం తెలిపారు. 94శాతం మంది అన్నవరం ప్రసా దం రుచిగా ఉందన్నారు. దేవాలయంలో పారిశుధ్య నిర్వహణ బాగుందని 93శాతం మంది ఐవీఆర్ ఎస్ సర్వేలో తెలియజేశారు. తదుపరి సర్వేలో మొ దటిస్థానం చేరుకునేందుకు చర్యలు తీసుకుంటామని ఈవో తెలిపారు. సిబ్బందిని సమన్వయం చేయడంతో ఇది సాధ్యమవుతుందని పేర్కొన్నారు.

## రోగులకు సకాలంలో వైద్య సేవలందించాలి



**రాజమహేంద్రవరం–నవభూమి:**రాజమహేంద్రవరం ప్రభుత్వ బోధనాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మీ సూర్యప్రభ మంగళవారం ఆసుపత్రిలోని అన్ని విభాగాల్లోనూ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఆయా విభాగాల్లో వైద్యులు, నర్సులు, ఇతర సపోర్టింగ్ స్టాఫ్ ఉన్నారా లేదా అని తెలుసుకున్నారు. రోగులకు అందుతున్న వైద్యసేవలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ మాట్లాడుతూ రోగులకు మరింత మెరుగైన వైద్యసేవలు అందేలా వైద్యసిబ్బంది ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. సమయానికి వైద్యసేవలు అందించడంతోపాటు రోగుల పట్ల దయాగుణం కలిగి ఉండాలని సూచించారు. వైద్యసేవల విషయంలో రోగులు సంతృప్తి చెందేలా ఉద్యోగులు పనిచేయాలని కోరారు. జీటీజీహెచ్‌లో ఆరోగ్య ప్రమాణాలను మెరుగుపర్చడంలో భాగంగా ముఖ్యమైన చర్యలు తీసుకుంటున్నామని ఈ సందర్భంగా సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మీ సూర్యప్రభ వెల్లడించారు. ఉద్యోగాల పేరుతో మోసంపై విచారణకాగా, ఆసుపత్రిలో ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ పలువురిని మోసం చేసిన యువతికి సంబంధించిన విషయంపై ప్రభుత్వ బోధనాసుపత్రి అధికారులు మంగళవారం అంతర్గత విచారణ జరిపారు. కొందరు ఉద్యోగులను పిలిచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మోసానికి పాల్పడిన యువతితో తమకు ఎలాంటి సంబంధంలేదని, ట్రైనింగ్ కోసం వచ్చిన స్టూడెంట్‌ను అని చెప్పి కొద్దిరోజులు తమ విభాగంలో పనిచేసిందని, ఆమె గురించి తమకు ఏమీ తెలియదని ఈ సందర్భంగా విచారణాధికారుల ఎదుట ఉద్యోగులు చెప్పినట్టు తెలిసింది. కాగా, ఈ విషయంపై ఆసుపత్రి అధికారులు కొన్నాళ్ల క్రితమే పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## పీజీఆర్ఎస్ అర్జీలు 92 శాతం పరిష్కారం




**రాజమహేంద్రవరం–నవభూమి** రెవెన్యూ పరంగా పీజీఆర్ఎస్‌లో వచ్చిన అర్జీల్లో 92 శాతం పరి ష్కరించారని కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు.అమరావతి నుంచి సీసీఎల్‌ఏ కమిషనర్ జి.జయలక్ష్మి మంగళవారం జిల్లా కలెక్టర్లతో పీజీఆర్ఎస్ అర్జీలు, వాటర్ టాక్స్, భూముల క్రమబద్ధీకరణ అంశా లపై నిర్వహించిన వీడియోకాన్ఫరెన్స్‌లో ఆమె పాల్గొన్నారు.జిల్లా వ్యాప్తంగా పీజీ ఆర్ఎస్‌లో 6765 అర్జీలకు 6226 పరిష్కరించినట్టు తెలిపారు. ఇంకా 529 అర్జీలు పరిష్కరించాల్సి ఉందన్నారు. భూముల క్రమబద్ధీకరణకు ఇప్పటి వరకు 278 దరఖాస్తులు వచ్చాయన్నారు. వీఆర్వో 251, ఆర్ఐ 27 పరిశీలించారని తెలి పారు. 150 గజాల్లోపు 271 దరఖాస్తులు 151–300 గజాల్లోపు 6 దరఖాస్తులు 450 గజాలు పైబడి ఒక్క దరఖాస్తు వచ్చినట్టు తెలిపారు. నీటి తీరువా పన్నుల వసూళ్లకు సంబంధించి 272 రెవెన్యూ గ్రామ పంచాయతీలకు ఇప్పటి వరకు 254 పంచాయతీల పరిధిలో వసూళ్లు పూర్తి చేసినట్టు తెలిపారు.సమావేశంలో జేసీ ఎస్.చిన్నరాముడు, డీఆర్వో టి. సీతారామమూర్తి,జిల్లా ల్యాండ్ సర్వే అ ధికారి బి.లక్ష్మినారాయణ, డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## గ్రామాల ప్రగతే ప్రభుత్వ లక్ష్యం

**గోకవరం, ఏప్రిల్ 8(ఆంధ్రజ్యోతి):** గ్రామాల ప్రగతే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని జగ్గం పేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. పల్లె పండగ కార్యక్రమంలో భాగంగా మండలంలోని కామరాజుపేట, కొత్తపల్లి, గోకవరం, తిరుమలా యపాలెం, మల్లవరం గ్రామాల్లో సుమారు రూ.1.65 కోట్ల వ్యయంతో నిర్మించిన సిమెంట్ రోడ్లను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ పాలనలో రోడ్ల మరమ్మతులకు ఒక్క పైసా కూడా ఖర్చు చేయలేదన్నారు. కూ టమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరు వాత రాష్ట్రంలోని అన్ని రోడ్లకు మరమ్మతులు చేపట్టడంతోపాటు, శాశ్వత రోడ్ల నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. ప్రజలకు అన్ని సౌకర్యా లు కల్పించి, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి, యువతకు ఉద్యోగాల కల్పనపై సీఎం చంద్రబాబు దృష్టి సారించారని పేర్కొన్నారు. కామరా జుపేటలోని దుర్గా కాలనీ వాసులకు ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఎమ్మె ల్యే నెహ్రూ స్పందించి పట్టాలు మంజూరయ్యేలా చర్యలు తీసుకుంటా నని హామీ ఇచ్చారు. గోకవరంలో ప్రభుత్వాసు పత్రి సమీపంలో నిర్మించిన వాటర్ ట్యాంక్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం రెవెన్యూ కార్యాలయ సమీపంలో ఉన్న రైతు భరోసా కేం ద్రం వద్ద ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడంతో పాటు, సేకరించిన ధాన్యంతో మిల్లర్ల వద్దకు బయలుదేరిన వాహ నాన్ని జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమం లో ఎంపీపీ సుంకర శ్రీవల్లి, నాయకులు అడపా భరత్, కన్నబాబు, ఉంగరాల రాము, పాలూరి బోస్, జనపరెడ్డి సుబ్బారావు, మంగరౌతు రా ము, ఎస్సీసెల్ అప్పలరాజు, గాజింగం సత్తి బాబు, అడపా వెంకట్రావు పాల్గొన్నారు.



### జిల్లా అధికారుల సమన్వయంతో ఒంటిమిట్ట

# శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు

◆ ఒంట్టిమిట్ట బ్రహ్మోత్సవాలు సభవేధికను పరిశీలించిన డిఐజి కొయ్య ప్రవీణ్ ◆ భక్తులకు ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్లు ◆ సీతారాముల కళ్యాణానికి పటిష్ట బందోబస్తు, పార్కింగ్



**కాశినాయన ఏప్రిల్ 08 ( నవభూమి ) :**ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలకుకడప జిల్లా యంత్రాంగం, టిటిడి సమన్వయంతో విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు టిటిడి ఈవో జె. శ్యామలరావు వెల్లడించారు. ఒంటిమిట్ట ఆలయ ప్రాంగణంలోని పరిపాలన భవనం సమావేశ మందిరంలో మంగళవారం ఈవో, కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, టిటిడి జేఈవో వీరబ్రహ్మం తో కలిసి మంగళవారం కళ్యాణ వేదిక వద్ద సభ వేదికను డి ఐ జి " కొయ్య ప్రవీణ్ " పరిశీలించారు. తదనంతరం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మీడియాతో మాట్లాడుతూ, శ్రీ సీతారాముల కళ్యాణానికి టిటిడి చేపట్టిన ఏర్పాట్లను వివరించారు. వివరాలు ఇలా ఉన్నాయి.: ముఖ్యమంత్రివర్యులు పట్టువస్త్రాలు సమర్పణ: శ్రీ సీతారాముల కల్యాణం సందర్భంగా ఏప్రిల్ 11న సాయంత్రం 6 గంటలకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు పట్టువస్త్రాలు సమర్పిస్తారు. కల్యాణ వేదిక ప్రాంగణం వద్ద ఉన్న గ్యాలరీలలో భక్తులు సౌకర్యవంతంగా కూర్చుని వీక్షించేందుకు ఏర్పాటు చేశాం. ప్రతి గ్యాలరీలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పారామెడికల్, టిటిడి ఉద్యోగులు, పోలీసు, శ్రీవారి సేవకులు ఉండేలా చర్యలు చేపట్టాం.కల్యాణ వేదిక ప్రవేశ ప్రారంభంలో తలంబ్రా పంపిణీ కోసం తొలిసారిగా ప్రత్యేకంగా 28 క్యాయేస్క్ లు (కౌంటర్లు) ఏర్పాటు చేశాం.కళ్యాణోత్సవానికి విచ్చేసే ప్రతి భక్తుడికి ముత్యాల తలంబ్రాలు, శ్రీవారి లడ్డూ ప్రసాదం, కంకణం, అన్నప్రసాదాలు అందించేలా పటిష్ట ఏర్పాట్లు చేపట్టాం ఆలయ ప్రాంగణంలో నడిచే భక్తులకు ఎండ వేడి ఉపసమనం కొరకు ఆలయ నాలుగు మాడ వీధులలో వైట్ పెయింట్ వేశాం. ఆలయ సమీపంలో 3 వేల మంది భక్తులు వేచి ఉండేందుకు, క్యూ లైన్లలో వెళ్లేందుకు జర్మన్ షెడ్లు ఏర్పాటు చేశాం.శ్రీ సీతారాముల కల్యాణోత్సవంలో ఉండే భక్తులతో పాటు, కల్యాణం వీక్షించేందుకు వచ్చిన భక్తులందరూ శ్రీ సీతారాముల కల్యాణోత్సవాన్ని వీక్షించేలా ఈ ఏడాది భక్తుల సౌలభ్యం కొరకు అత్యాధునిక టెక్నాలజితో 21 ఎల్ ఈడీ స్క్రీన్ లు ఏర్పాటు. ఆలయం , కల్యాణ వేదిక, పరిసర ప్రాంతాల్లో విద్యుత్ కాంతులతో 38 వివిధ దేవతామూర్తుల ప్రతిమలు, భక్తులు సులువుగా గుర్తించేదెలా సూచిక బోర్డులు ఏర్పాటు చేశాం.: నిఘా మరియు భద్రత: టిటిడి విజిలెన్స్ విభాగం నుండి 350 మంది, జిల్లా పోలీస్ యంత్రాంగం నుండి 2500 మంది భద్రతా సిబ్బందితో పటిష్ట భద్రత.– అదేవిధంగా 130 సిసి కెమెరాలు, 20 డ్రోన్ లు ఏర్పాటు. 4 ఫైర్ ఇంజన్లు, ఒక అత్యవసర వాహనాలతో పాటు అత్యవసర సేవలందించేందుకు ఫైర్, డిజాస్టర్ మేనేజ్మెంట్ టీంల ఏర్పాటు సాలాబాద్ జంక్షన్ నుండి సాయినగర్ వరకు దాదాపు 21 కి.మీ మేర లైటింగ్, సూచిక బోర్డులు, మొబైల్ పెట్రోలింగ్, పర్యవేక్షణ టీంలు ఏర్పాటు: అన్నప్రసాదాలు శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులకు ఉదయం నుండి రాత్రి వరకు ఆలయ ప్రాంగణంలో, కల్యాణ వేదిక వద్ద అన్నప్రసాద వితరణ జరుగుతోంది. కల్యాణాని వీక్షించేందుకు గ్యాలరీలలో వేచి ఉండే భక్తులకు సాయంత్రం నుండి లెమన్ రైస్, చక్కర పొంగలి, బిస్కెట్ ప్యాకెట్, కారాసు అందిస్తాం.బ్రహ్మోత్సవాలకు దాదాపు 3 లక్షల తాగునీరు బాటిల్స్, వాటర్ టబ్బుల ద్వారా నీటి సరఫర, మజ్జిగ ప్యాకెట్లు అందిస్తాం.ఆర్టిసి ద్వారా కడప నుండి ఒంటిమిట్ట వరకు 85 బస్సులతో 425 ట్రిప్పులు, రాజంపేట నుండి ఒంటిమిట్ట వరకు 40 బస్సులతో మొత్తం 625 ట్రిప్పుల ద్వారా భక్తులకు రవాణా సౌకర్యం కల్పిస్తున్నాం. ట్రాఫిక్ డైవర్షన్ ప్రాంతాల నుండి కల్యాణ వేదిక వరకు 20 బస్సులు ఏర్పాటు చేశాం.పుష్పాలంకరణలు కల్యాణ వేదిక, ఆలయం, పరిసర ప్రాంతాల్లో 12 టన్నుల సాంప్రదాయ పుష్పాలు, లక్ష కట్ ఫ్లవర్స్ తో పుష్పాలంకరణలు చేసేందుకు చర్యలు తీసుకున్నాం.మొదటిసారి ఆలయ ప్రాంగణంలో కళాకృతులుతో సంక్షిప్త రామాయణాన్ని ఏర్పాటు చేశాం.సాంస్కృతిక కార్యక్రమాలు:శ్రీ సీతా రాముల కల్యాణంలో గోవిందనామ సరళిలో శ్రీ రామనామ భజనామృతం.హెచ్ డిపిపి – (18), దాస సాహిత్య ప్రాజెక్ట్ – (4,) అన్నమాచార్య ప్రాజెక్ట్– (8) ఆధ్వర్యంలో మొత్తం 30 కళాబృందాలతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. 13 వైద్య శిబిరాలు, 250 మంది పారామెడికల్ సిబ్బంది, 35 మంది వైద్య నిపుణులు, 8 అంబులెన్స్ లు, అగ్నిమాపక సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. కళ్యాణ వేదిక ఆలయ పరిసరాలలో 250 మరుగుదొడ్లు, టిటిడి జిల్లా యంత్రాంగం సమన్వయంతో 3,268 మంది పారిశుద్ధ్య కార్మికులు విధులు నిర్వహిస్తారు.డిప్యూటేషన్ సిబ్బంది –



శ్రీవారి 500 మంది టీటీడీ డిప్యూటేషన్ ఉద్యోగులు, 2500 మంది శ్రీవారి సేవకులు, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సేవలు అందిస్తారు. ఈ ఏడాది సీతారాముల కల్యాణోత్సవంలో విధులు నిర్వహించే సిబ్బందికి నాలుగు సార్లు తిరుపతి శ్వేత భవనంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. శ్రీ సీతారాముల కల్యాణోత్సవాన్ని ప్రపంచ వ్యాప్తంగా ఉన్న భక్తుల వీక్షించేందుకు వీలుగా హెచ్‌డి క్యాలిటీతో ప్రత్యక్ష ప్రసారం అందిస్తాం. కడప జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ మాట్లాడుతూ, బ్రహ్మోత్సవాల్లో ప్రధానంగా శ్రీ సీతారాముల కల్యాణానికి విచ్చేసిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జిల్లా యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా భద్రత, పార్కింగ్, అన్నప్రసాదాల పంపిణీ, తాత్కాలిక మరుగుదొడ్లు, నిరంతర విద్యుత్ సరఫరా, ప్రథమ చికిత్స కేంద్రాలు, ఆర్టీసీ బస్సులు, హెల్ప్ డెస్క్ లు, సైన్ బోర్డులు, పారిశుధ్యం, పబ్లిక్ అడ్రస్ సిస్టం తదితర విభాగాలపై సమీక్షించి పలు సూచనలు చేశారు.జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ, టీటీడీ విజిలెన్స్ సిబ్బంది, జిల్లా పోలీసు యంత్రాంగం కలిసి కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తారన్నారు. అవసరమైన అన్ని ప్రాంతాలలో సిసి కెమరాలు, కంట్రోల్ రూం ఏర్పాటు తదితర అంశాలపై అధికారులకు సూచనలు ఇచ్చారు.అంతకుముందు కల్యాణ వేదిక ప్రాంగణాన్ని జిల్లా అధికారులు, టిటిడి అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సమావేశంలో సీఎం ప్రోగ్రాం సమన్వయకర్త శ్రీ పెందుర్తి వెంకటేష్, పలువురు జిల్లా అధికారులు, టిటిడి అధికారులు పాల్గొన్నారు.

### మహిళా శిశు సంక్షేమం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

# అనేక కార్యక్రమాలు చేపడుతున్నాయి







**బాపట్ల – నవభూమి :** మహిళా శిశు సంక్షేమం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక కార్యక్రమాలు చేపడుతున్నాయని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అన్నారు.బుధవారం స్థానిక సాయిరామ్ గార్డెన్ కన్వెన్షన్ హాల్‌లో జిల్లా స్థాయి పోషన్ పక్వాడ అవగాహన కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా శిశు సంక్షేమం కోసం పోషణ్ పక్వాడ కార్యక్రమాన్ని ఈనెల 8వ తేదీ నుండి 22వ తేదీ వరకు నిర్వహించడానికి చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.గర్భిణీ స్త్రీలు ప్రసవాలు అయిన నాటినుండి పుట్టిన బిడ్డకు రెండు సంవత్సరాలు వచ్చే వరకు ఎలాంటి పౌష్టికాహారం తీసుకోవాలి,ఎలాంటి ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలి అనే అంశాలపై మహిళలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని ఆయన చెప్పారు.మహిళలు గర్భం దాల్చిన తర్వాత వారి ఆరోగ్య పరిస్థితులు బీపీ షుగర్లు,రక్తహీనతకు సంబంధించిన వ్యాధులను గుర్తించి వారికి అవసరమైన మందులు ఇవ్వాలని ఆయన అధికారులకు చెప్పారు.శిశువు పుట్టిన మొదటి 360 రోజులు వారి శారీరక దృఢత్వం కోసం అవసరమైన పౌష్టికాహారం అందించాలని ఆయన చెప్పారు.అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు ఆరోగ్యకరమైన, బలవంతమైన ఆహారాన్ని అందించడానికి చర్యలు తీసుకోవాలని ఆయన చెప్పారు.అనాథ శిశువుల కోసం రైల్వే స్టేషన్లో బస్టాండ్‌లో ఊయలలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన చెప్పారు.జిల్లాలో సఖి వన్ స్టాప్ సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ సమావేశంలో పాల్గొన్న బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ మాట్లాడుతూ మహిళా శిశు సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం పోషన్ పక్వాడ కార్యక్రమాన్ని అమలు చేయడం జరుగుతుందన్నారు.మహిళాశిశు సంక్షేమం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న కార్యక్రమాలను ప్రజల వద్దకు తీసుకెళ్లాలని ఆయన సూచించారు.మహిళ సంక్షేమ శాఖ సంరక్షణలో ఉన్న పిల్లలను తమ సొంత పిల్లలు వలే ప్రేమాను రాగాలతో చూడాలని ఆయన చెప్పారు.మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన సీమంత చేసుకున్న 20మంది మహిళలకు వేగేశన ఫౌండేషన్ ద్వారా రూ.5వేల రూపాయల వంతున రూ.లక్ష నిధులను ఇస్తున్నట్లు ఆయన ప్రకటించారు.ఈ సందర్భంగా మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్స్‌ను జిల్లా కలెక్టర్,ఎమ్మెల్యే పరిశీలించారు.ఈ సందర్భంగా 20 మంది గర్భిణీ స్త్రీలకు సీమంతాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి రాధా మాధవి,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ విజయమ్మ,జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రాజ్ దిబోరా,జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసరావు,జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్,జిల్లా గ్రామీణ నీటి సరఫరా శాఖఎస్.ఇ అనంతరాజు,బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి పి.గ్లోరియా,మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పిజిఆర్ఎస్ పిటిషన్‌లను క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించాలి

**అనంతపురం, ఏప్రిల్ 09: నవభూమి :**పిజిఆర్ఎస్ పిటిషన్ లను క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి రెవెన్యూ సెక్టార్, రీసర్వే, తదితర అంశాలపై ఆర్డీఓలు, తహసీల్దార్లు, మండల సర్వేయర్లు, తదితరులతో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పిజిఆర్ఎస్ పిటిషన్ లను నియోజకవర్గ ప్రత్యేక అధికారులు తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో వెళ్లి పరిశీలించాలన్నారు. అందుకు సంబంధించిన నివేదికలను విధిగా ఈ ఆఫీస్ లోనే జిల్లా కలెక్టర్ కు సమర్పించాల్సి ఉంటుందన్నారు. వీరితోపాటు ఆర్డీవోలు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సైతం క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలన చేపట్టాలన్నారు. సర్వే శాఖ సహాయ సంచాలకులు కూడా వారానికి ఒక పిటిషన్ చొప్పున పరిష్కరించాలన్నారు. పిజిఆర్ఎస్ దరఖాస్తులు బియాండ్ ఎస్ఎల్ఎ లోపు వెళ్లకుండా గడువులోపు నాణ్యతగా పరిష్కరించేలా రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈనెల 11వ తేదీన సాయంత్రం అనంత అభ్యాసం క్రింద చుక్కల భూమి, 22%ఖ% అంశాలకు సంబంధించి తహసిల్దార్లు, ఆర్డీవోలు, డీటీలు, సర్వేయర్లకు శిక్షణ ఇవ్వాలన్నారు. ఆ



శిక్షణలో తాను, జెసి కూడా పాల్గొనడం జరుగుతుందన్నారు. చుక్కల భూమి సమస్యల పరిష్కారంలో మంచి ఫీడ్ బ్యాక్ వస్తోందని దీన్ని ఇలాగే కొనసాగించాలని అధికారులకు సూచించారు. పట్టాదార్ పాస్ బుక్ కు ఆధార్ తో అనుసంధానం చేసే ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎన్నికల క్లెయిమ్స్ కు సంబంధించి అన్ని క్లెయిమ్స్ లను కూడా వేగవంతంగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. రెగ్యులరైజేషన్ స్కీం 2025 కు సంబంధించి ప్రతిరోజు ఆర్డిఓ లతో సమీక్షలు నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ కు సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్ఓ ఏ.మలోల, జిల్లా ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి రామకృష్ణారెడ్డి,ఆర్డీఓలు కేశవనాయుడు, ఆర్బీఎస్కె శ్రీనివాస్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లు తిప్పేనాయక్, మల్లికార్జున, కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్ లు యుగేశ్వరి దేవి, రియాజుద్దీన్, సర్వే ఏడి రూప్ల నాయక్, కలెక్టరేట్ ఏఓ అలెగ్జాండర్, తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

## చివరికి.. మళ్లీ పరుగులే!



**గౌరీపట్నం–నవభూమి** గౌరీపట్నం జాతీయరహదారిపై తడుస్తున్న ధాన్యానికి తడుస్తూ బరకాలు కప్పుతున్న రైతులుఅకాలవాన అన్నదాతను ఏడిపిస్తోంది.. నిండు వేసవిలో వరుణ దాడి తెలియక రైతాంగం లబోదిబోమంటున్నారు. వాతా వరణ మార్పులతో ఉరుకులు..పరుగులు పెడుతున్నారు.దేవరపల్లి మండలం లోని గౌరీపట్నం, దుద్దుకూరు, త్యాజంపూడి, కృష్ణం పాలెం, రైతులు తాము ఆరుగాలం పండించిన పంటను జాతీయ రహదారులకు ఇరువైపులా ఆరబెట్టా రు. ఉదయం నుంచి భానుడు మండిపడ్డాడు.. వాతావరణం బాగానే ఉందని ఎక్కడ వారు అక్కడ సర్దుకున్నారు. మంగళవారం సాయంత్రం అకాల వర్షం రావడంతో ధాన్యాన్ని కాపాడుకోవడానికి రైతులు పరుగులు తీశారు. ధాన్యం పోగేసి బరకాలు కప్పారు.అయినప్పటికి వర్షం వల్ల కింద నుంచి తేమచేరి రంగుమారడం, మొలకలు రావడం జరుగుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. పల్లంట్ల, కురుకూరు, లక్ష్మీపురం గ్రామాల్లో కళ్లేలపై ఆరబెట్టిన ఎండుమిర్చి వర్షానికి తడిచి ముద్దయ్యింది. దీని వల్ల రంగు మారి కాయ లు గుల్లబారతాయని రైతులు వాపోతున్నారు. అకాల వర్షం కారణంగా మొక్కజొన్న, పొగాకు తోటలకు నష్టం వాటిల్లింది. ఈదురుగాలుల కారణంగా యర్నగూడెం ప్రధాన సెంటర్‌లో ఒక్కసారిగా కొబ్బరిచెట్టు పడింది. అల్పపీడన ప్రభావంతో భారీ ఈదురుగాలులు, భారీ వర్షంతో రైతులకు తీవ్రనష్టం వాటిల్లింది.

## సీఎం చంద్రబాబు రాకతో వేగం



**రాజమహేంద్రవరం–నవభూమి :**ప్రతిష్టాత్మక పోలవరం ప్రాజెక్టు పనులు వేగవంతమయ్యాయి. డయాఫ్రంవాల్ నిర్మా ణానికి సన్నాహ పనులు చురుగ్గా సాగుతు న్నాయి. ఈ ఏడాది జనవరి 18న డయాఫ్రం వాల్ పనులు ఆరంభించారు. మొత్తం 1396.6 మీటర్ల మేర ఈ వాల్‌ను నిర్మించాల్సి ఉంది. ఇప్పటి వరకూ 158.2 మీటర్ల మేర నిర్మించారు.ఇంకా సుమారు 1238 మీటర్ల వాల్ నిర్మించాల్సి ఉంది.ఈ ఏడాది డిసెంబర్ 31వ తేదీకి దీనిని పూర్తి చేసి 2026 జనవరి1కి ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పడానికి నిర్ణయించుకున్నట్టు అధికారులు చెబుతున్నారు. డయా ఫ్రం వాల్ మీదనే అసలు డ్యామ్ అయిన ఎర్త్‌కమ్ రాక్‌ఫిల్ డ్యామ్ (ఈసీఆర్ఎఫ్) నిర్మించాల్సి ఉంది. ఈ నేపథ్యంలో డయాఫ్రంవాల్ నిర్మాణం పూర్త య్యే వరకూ వేచి ఉండకుండా దానికి సమాం తరంగా ఇరువైపులా ఎర్త్‌కమ్ రాక్‌ఫిల్ నిర్మాణ పనులు చేయడానికి నిర్ణయించారు. ఈసీ ఆర్ఎఫ్ గ్యాప్–1ను పూర్తి చేసే పనిలో అధికా రులు, యంత్రాలు నిమగ్నమయ్యాయి. సీఎం నారా చంద్రబాబునాయుడు ఇటీవల స్వయం గా ప్రాజెక్టు పరిశీలించి అధికారులకు సూచ నలు చేయడంతో పనులు వేగవంతం అయ్యాయి.2027 డిసెంబర్ నాటికి ప్రాజెక్టును జాతికి అంకితం చేస్తామని ప్రభుత్వం చెబుతోంది.